నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

టీఎస్‌ఎన్పీడీసీఎల్ సీఎండీనీ కలిసిన కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎం డీగా నియమితులైన కే.వరుణ్‌రెడ్డిని శుక్రవారం హన్మకొండ లోని బల్దియా కమీషనర్ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీకి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, వరంగల్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్ల ఉన్నారు.

ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇవ్వాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

రాష్ట్రంలోని 60లక్షల ముదిరాజుల ప్రతినిధిగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిపదవి ఇవ్వాలని మేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని ఉప్పరపల్లిలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కష్ణ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏలోకి మారుస్తాం అని అలాగే ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తాం చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో చిరబోయిన బిక్షపతి, రమేష్, చెలకలపెల్లి పెద్ద వీరస్వామి, ఈర్ల పెద్దరమేష్,ఈర్ల చిన్నరమేష్, బండారు కృష్ణ, ఈర్ల ఐలుమల్లు, అజేందర్, రాంబాబు, ఈర్ల ఐలుమల్లు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో లక్ష్యాలను సాధించాలి

- జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

పన్ను వసూళ్లకు రోజువారి లక్ష్యాలను సాధించుటకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం పన్ను వసూళ్ల తీరును క్షేత్ర స్థాయి పరిశీలించడానికి హంటర్ రోడ్‌లో గల విశాల్ మార్ట్ సమీపం లో,నక్కల గుట్ట రెడ్ బస్ క్యాంటీన్ వద్ద,నక్కల గుట్ట వి ఆర్ కే సిల్క్స్ సమీపంలో బిల్ కలెక్టర్ లు,ట్రేడ్ వసూలు నిర్వ హించే సిబ్బంది పనితీరును ఆకస్మాత్తుగా తనిఖీచేసి, పన్నువసూళ్ల తీరును అడిగి తెలుసుకొని, సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్ల తీరు ఆశాజనకం లేదని, ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి తగుసూచనలు చేసినప్పటికీ వసూళ్లలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో చిత్తశుద్ధి లోపించిందని, పనితీరు మారాలని, పన్నులు చెల్లించకపోతే నోటీసులు అందజేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ఓ సుదర్శన్ శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఆర్ ఓ రజని తదితరులు పాల్గొన్నారు.

మై భారత్ పోర్టల్ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మైభారత్ పోర్టల్ ను ప్రారంభించడం జరిగిందని జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోర్టల్ ముఖ్యఉద్దేశ్యము ఆజాద్‌కా అమృత్ మహోత్సవము నుంచి, 2047 అమృత్‌కాల్‌లోకి వెళ్ళుటలో భాగంగా ఈ పోర్టల్ ను లాంచ్‌చేయడం జరిగింది. ఈ పోర్టల్ యందు యువతకు సంబంధించిన వివిధ అభివద్ధి కారక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యత అంశాలు, క్యారియర్ గైడెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందులో పొందుపరచడమైనదని యువతకు ఎంత గానో ఉపయోగ పడుతుందన్నారు. కావున జిల్లాలోని యువతీ యువకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, వారి మొబైల్ నెంబర్ ద్వారా పోర్టల్‌లో రిజిస్టర్ కావాలన్నారు.

విభాగాల మధ్య సమన్వయం అవసరం

నవతెలంగాణ-వరంగల్



వివిధ విభాగాల మధ్య సమన్వ యం అవసరం అని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నా రు. శుక్రవారం కాకతీయ ప ట్టణ అభివృద్ధి సంస్థ కార్యా లయంలో టౌన్ ప్లానింగ్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగాలతో ఏర్పాటు చేసి న సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యుఎంసికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి వివిధ శాఖల సమన్వయం అవసరమని, బల్దియా వ్యాప్తం గా ఉన్న ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్లు, వీధి వ్యాపారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పోలీసు, ట్రాఫిక్ వారి సహకారం అవసరం అని, విద్యుత్ సరఫరా లో అవాంత రాలను నిరోధించడానికి ఎన్పీడీసీఎల్ వారి సహకారం అవసరం అని ఇట్టి సమాచారం బల్దియాకు అందజేయడం వల్ల ప్రజల సమస్యల పరి ష్కారం సులభతరం అవుతుందని, వీధి వ్యాపారులు ట్రాఫిక్ పరం గా ఎదుర్కొనే సమస్యలకు మెప్మావారి సహకారంతో త్వరితంగా పరి ష్క రించవచ్చని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హన్మకొండ ఆర్ డీ ఓ రమేష్, డీ సీ పీ ప్రకాష్ రెడ్డి, ఏసీపీ లు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి,ఈ ఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి సతీ వియోగం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ తేజావత్ వాలు నాయక్ సతీమణి తేజావత్ బాజీ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మతి చెందారు. బాజీ మృతిపట్ల మండల బీఆర్ఎస్ నేతలు పలువురు బాధిత కుటుంబ సభ్యులను ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పిటిసి సరోజనహరి కిషన్, మండలం పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, సొసైటీ చైర్మన్ మారం రాము, నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్, కస్నా తండ సర్పంచ్ రవి నాయక్, బంజరుపల్లి సర్పంచ్ స్వరూప రవి, ముదిగొండ సర్పంచ్ శైలజ ప్రభాకర్, గుండ్రపల్లి సర్పంచ్ రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ కవిత గోపి నాయక్, వాగ్య నాయక్ల, లింగ్యా నాయక్, కిషన్, రామాలయ కమిటీ మాజీ చైర్మన్ గన్న కృష్ణ, మండల నాయకులు గోపగాని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పరామర్శించి సంతాపం తెలిపారు.

జనగామ జెడ్పీ చైర్మన్‌గిరిపై 'గుడి' నజర్...

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ జిల్లా జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అకాల మృతితో ఖాళీ అయిన జెడ్పీ చైర్మన్ పోస్టును లింగాలఘన్‌పూర్ జెడ్పీటిసి గుడి వంశీధర్‌రెడ్డి ఆశిస్తున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర నాయకత్వం నుండి తనపేరు సిఫారసు అయ్యేలా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే జెడ్పీ పదవీ కాలం పూర్తి కానుండడంతో జెడ్పీ చైర్మన్ పదవిని కొత్త అభ్యర్థితో భర్తీ చేస్తారా ? లేక వైస్ చైర్మన్‌నే చైర్మన్‌గా చేస్తారా ? అన్నది తేలాల్సివుంది. ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ అకాలమృతి నేపథ్యంలో వైస్ చైర్‌పర్సన్‌గా వున్న బడే నాగజ్యోతిని ఛైర్‌పర్సన్‌గా ఎన్నికైన విషయం విధితమే. దీంతో జనగామ జడ్పీ ఛైర్మన్ విషయంలో ఇదే తరహానిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జనగామ జిల్లా జెడ్పీచైర్మన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అకాల మృతితో జడ్పీ ఛైర్మన్ పదవిపై పలువురు నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఈ మేరకు పలువురు నేతలు జడ్పీ ఛైర్మన్ పదవి కోసం తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. జిల్లాపరిషత్ పదవీ కాలం పూర్తికావస్తుండడంతో కొత్త సభ్యుడికి ఛైర్మన్ అయ్యే అవకాశం వుంటుందా ? లేక జడ్పీ వైస్ ఛైర్మన్‌నే జడ్పీ ఛైర్మన్‌గా అప్‌గ్రేడ్ చేస్తారా ?

- బీఆర్ఎస్‌లో తర్జనభర్జనలు

అన్నది తేలాల్సి వుంది. ఇదిలావుంటే ములుగు జడ్పీ విషయంలో వైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతినే ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్న విషయం విధితమే. ఏదేమైనా ఈ సాంకేతికపరమైన పలు సమస్యలు అడ్డువస్తున్నట్లు సమాచారం. ములుగు జడ్పీ ఛైర్మన్ కుసుమ జగదీశ్ అకాల మృతి నేపథ్యంలో వైస్ ఛైర్‌పర్సన్ బడే నాగజ్యోతినే ఛైర్‌పర్సన్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అదే పద్ధతిని జనగామ జెడ్పీలో అమలు చేస్తారా ? లేక కొత్త నేతను జడ్పీ ఛైర్మన్‌గా ఎంపిక చేస్తారా ? అన్నది తేలాల్సి వుంది.

జెడ్పీ చైర్మన్‌గిరిపై 'గుడి' నజర్

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని లింగాల ఘన్‌పూర్ జడ్పీటిసి సభ్యులు గుడి వంశీధర్‌రెడ్డి ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. జనగామ జిల్లాలో మాత్రమే ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఇక్కడ ఇద్దరు ఎమ్మెల్యేల అభిప్రాయాల మేరకే జడ్పీ ఛైర్మన్ ఎన్నిక జరిగే అవకాశముంది. జనగామ జిల్లా పరిషత్‌లో 12 మంది జడ్పీటిసి సభ్యులుండగా, వీరంతా బీఆర్ఎస్‌కు చెందిన వారే కావడం గమనార్హం. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని లింగాలఘనపురంకు చెందిన జడ్పీటిసి సభ్యులు గుడి వంశీధర్‌రెడ్డి జనగామ జిల్లా బిఆర్ఎస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అ త్యంత సన్నిహితులుగా 'గుడి'కి పేరుంది. ఈ క్రమంలో జెడ్పీ చైర్మన్ పదవిని ఆయన ఆశిస్తున్నట్లు బలమైన ప్రచారం జరు గుతుంది. ఇక్కడ కూడా ములుగు జడ్పీ తరహాలో సమస్య ను పరిష్కరిస్తారా ? లేక కొత్త నేతకు అవకాశమిస్తారా ? అనేది తేలాల్సి వుంది.

సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో దివ్యాం గులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీవాకాడే, స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధికారి శారద, డీఆర్‌డీఓ సంపత్ రావు, డీఎంహెచ్ ఓ వెంకటరమణ, డీసీపీ రవీందర్, దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి నర్సక్క తదితరుల తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ లో అందరితో పాటు కాకుండా దివ్యంగుల కోసం ప్రత్యేకంగా వారి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 3వ శనివారం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారి సమస్యల పై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఓపి సెంటర్ ఏర్పాటుకు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.



ప్రభుత్వంచే వివిధ రకాల ప్రోత్సాహక పథకాల అమలు జరుగుతున్నప్పటికీ పథకాలపై సరియైన అవగాహన లేకపోవడం వలన పథకాలు దివ్యాంగులకు చేరలేక పోతున్నా యని ఇట్టి విషయంపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు, అసోసియేషన్ మెంబెర్స్ అవగాహన కల్పించుటకు చర్యలు తీసుసుకోవాలన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలు, ఎకనామికల్ సపోర్ట్ స్కీమ్ లు ఉన్నాయని, బిజినెస్ పరంగా అవగాహన కలిగిన వారు దరఖాస్తు చేసినట్లు అయితే బిజినెస్ పరంగా ప్రోత్సాహం అందిస్తా మని అన్నారు. జిల్లాలో ప్రతి నెల రూ. 6 కోట్ల 19 లక్షలు వెచ్చించి 15 వేల 424 మంది దివ్యాంగుల కు పెన్షన్లు అందిస్తున్నాం అన్నారు.సదరం సర్టిఫి కెట్ల మంజూరిలో బాగంగా ఎంజీఎం లో జరిగిన అవకతవకల పై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అన్నా రు. ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాలలో ఉద్యోగులుగా ఉన్న దివ్యంగుల ఆత్మాభిమానం దెబ్బతినకుండా చూసుకోవలసిన బాధ్యత జిల్లా అధికారులు, తోటి ఉద్యోగస్తులపై ఉందని అన్నా రు.

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పో కూడదని అసెంబ్లీ ఎలక్ష న్లలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వారిచే విధులు నిర్వహించడం జరిగిందని వారు చాలానిబద్ధతతో విధులను నిర్వర్తించారని, అందుకు వారిని అభినందించారు. దివ్యాంగుల చట్టం 2016 ను ఖచ్చితంగా అమలు చేయాలని దివ్యాంగుల కమిటీ మెంబర్ చక్రపాణి కోరారు.

ఈ సందర్భంగా మల్లిఖాంభమనోవికాసం కేంద్రం విద్యార్థులచే నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాలు ఎంత గానో సభికులను అలరించాయి. అనంతరం అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలు పొందిన 77 మందికి సర్టిఫికెట్స్‌తో పాటు జ్ఞాపికలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో పాటు జిల్లాలోని దివ్యాంగుల కమిటీ మెంబర్లు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

- పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

నవతెలంగాణ-వరంగల్



విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందిం చాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి వాకటి కరుణ పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులతో హైదరాబాద్ నుండి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎస్సీఈఆర్టి రాధా రెడ్డిలతో కలిసి వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భం గా వాకటి కరుణ మాట్లాడుతూ పిల్లల్లో విద్యాసామ ర్థ్యాలను పెంచడానికి గత రెండు నెలల క్రితం రాష్ట్రవ్యాప్తంగా ఒకటి నుండి 5వ తరగతి వారికి తొలిమెట్టు, 6 నుండి 9వ తరగతి వారికి ఉన్నతి, పదవ తరగతి వారికి లక్ష్య అనే ప్రత్యేక కార్యక్ర మాలను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని తద్వారా పిల్లలు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడం జరు గుతుందని అన్నారు.ఈనెల 12 నుండి 10, జన వరి 24, వరకు అకాడమిక్ బబ్లు అనే కార్యక్రమం ద్వారా పిల్లలను విద్యాసామర్థ్యాలను పెంచడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని, పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా స్కూల్ వివరాలను తెలు సుకొని తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను డీఈవో లకు సూచించారు.జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు తొలి మెట్టు, లక్ష్య, ఉన్నతి ల ద్వారా పిల్లలకు అత్యుత్త మమైన విద్యాబోధనలు అందించడం జరుగుతుం దని జిల్లా వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో కార్యక్రమా లను నిర్వహించడం జరుగుతుందని వివరిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

డే కేర్ సెంటర్లలో పిల్లలకు భద్రత ఏది

- అధిక ఫీజులతో నడ్డివిరుస్తున్న నిర్వాహకులు
- డే కేర్ సెంటర్లపై పర్యవేక్షణ ఎవరిది ?



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న డే కేర్ సెంటర్లలో చిన్నారుల భద్రతపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. డే కేర్ సెంటర్‌లో 2 నుండి 5 ఏళ్ల పిల్లలు చదువుతుండడం డే కేర్ సెంటర్ లపై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ ఉంటుందా లేదా అనే సంశయం నెలకొని ఉన్నది. ఇటీవల పలుచోట్ల నగరంలో డే కేర్ సెంటర్లు వెలుస్తున్నడం ఒక ఎత్తు అయితే 5 నుండి 14 ఏళ్ల వరకు బాల బాలికల విద్య జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ఉంటున్నది అనేది విదితమే. కానీ డే కేర్ సెంటర్లలో నిర్వహణ విధివిధానాలు పూర్తి స్థాయిలో తెలువక పోవడం శోచనీయ. నిర్వాహకులు మాత్రం అధిక మొత్తం లో ఫీజులు వసూలు చేస్తూ డే కేర్ సెంటర్లు నడిపిస్తున్న విషయం అధికారులకు సమాచారం ఉందా లేదా అనే తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. డే కేర్ సెంటర్ నిర్వహణకు ఎవరి అనుమతి తీసుకోవాలి, నియమనిబంధనలు ఎలా ఉంటా యో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి.

ఈ విషయంపై విద్యాశాఖ అధికారులను అడిగినప్పుడు డే కేర్ సెంటర్లు తమ ఆధీనంలో లేవంటున్నారు అలాంటప్పుడు. డే కేర్ సెంటర్ల నిర్వహణ కొన్ని ప్రైవేటు పాఠశాలలో నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. అసలు డే కేర్ సెంటర్లు నిబంధనలు ఏమిటి ఫీజుల విషయం లో యాజమాన్యాలు అనుసరిస్తున్న విధివిధానాలు, అధిక మొత్తంలో ఫీజులు ఉండడం వివాదాస్పద మవుతుందానే గుసగుసలు వినబడుతున్నాయి. ఏదేమైనాప్పటికీ డే కేర్ సెంటర్ నిర్వహణ ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహిస్తుండడం పిల్లలు భద్రత ఉన్నట్టేనా లేక వారి భద్రతపై ఎవరు పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే విషయమై డే కేర్ నిర్వహణలో అనుమతిస్తున్న వారెవరో దీనిపై లోతుగా పరిశీలించాల్సి ఉంది.

జనవరి చివరికల్లా బయో మైనింగ్ ప్రక్రియపూర్తి

- జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-వరంగల్

బయో మైనింగ్ ప్రక్రియలో వేగంపెంచి జనవరి చివరికల్లా పూర్తి చేయాలని జీ డబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధి 46వ డివిజన్ రాంపూర్ డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా కొనసాగుతున్న పని తీరును యార్డ్ లో కలియ తిరిగి క్షేత్ర స్థాయి లో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బయో మైనింగ్ ద్వారా చెత్తను నిర్వీర్యం చేస్తు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. డంప్ యార్డ్‌లో 3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉండగా, ఇప్పటివరకు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త (సుమారు 50శాతం) బయోమైనింగ్ ద్వారా ఇప్పటికే నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. మిగిలి యున్న సుమారు 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల చెత్తను వచ్చే జనవరి చివరి నాటికి పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసేలా వేగవం తంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ప్రతిరోజు సుమారు 1600 మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసెసింగ్ జరుగుతున్నదని, షిఫ్ట్‌లను, యంత్రాలను, మెన్‌అండ్ మెటీరియల్ ను పెంచి ఎట్టి పరిస్థితుల్లోనూ లక్ష్యాన్ని సకాలంలో చేరుకోవాలన్నారు.

చెత్త బయో మైనింగ్ నిర్వ హణలో నిర్లక్ష్యం వహించకుండ కనీస ప్రమాణాలు పాటించాలని అన్నారు. వెలుబడిన అంత్య ఉత్పన్నాలను, ఆర్‌డీఎఫ్‌లను సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపడంతో పాటు వ్యవసాయ శాఖ ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించి పొలాల్లో మెన్యుర్ (ఎరువు)గా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్‌కుమార్, డీఈ సంతోష్ బాబు, ఏఈ లు వెంకటేశ్వర్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-నెక్కొండ

వ్యవసాయ బావులకు శనివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నెక్కొండలోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనుల సందర్భంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సదానందం తెలిపారు. నెక్కొండ 132 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ, పతిపాక, రెడ్లవాడ, అలంకానిపేట, నాగారం సబ్ స్టేషనలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వినియోగ దారులు గమనించి సహరించాలాన్నారు.

సామాజిక న్యాయ సాధనకు అసెంబ్లీ సాక్షిభూతమవ్వాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

సామాజిక న్యాయ సాధనకు అసెంబ్లీ సాక్షీభూతమవ్వాలని బీసీ రాజ్యాధికార సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ అన్నారు. తెలంగాణ శాసన సభకు మూడవ సభాపతిగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌ను శుక్రవారం బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తమ కేంద్ర కమిటీ సభ్యులతో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మహిళా యువజన కన్వీనర్ స్రవంతి, పెండెం ఉపేందర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి ఖోఖో పోటీలకు బానోత్ సీత ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

మహారాష్ట్రలోని నాసిక్ లో డిసెంబర్ 16 నుండి 19 వరకు జరిగే ఆల్ ఇండియా అండర్ 19 రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు అమీనాబాద్ మాడల్ స్కూల్ లో ఇంటర్ విద్యార్థిని బానోత్ సీత ఎంపికైనట్లు పిన్సిపాల్ శేషపూరి ప్రసన్న లక్ష్మి శుక్రవారం తెలిపారు.

విద్యార్థుల ప్రగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



నవతెలంగాణ-ఐనవోలు

విద్యార్థుల విద్యా ప్రగతిని ఆన్‌లైన్ యాప్‌లో ఉపాధ్యాయులు వెంటనే నమోదు చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఉడుత గూడెం, లింగమొరి గూడెం, గరిమిళ్ళ పల్లి పాఠశాలలను సందర్శించి తొలిమెట్టు రికార్డ్స్ ను పరిశీలించి, తరగతి గదులను పరిశీలించి హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎన్ సంబంధించి బేస్‌లైన్ టెస్ట్, అదేవిధంగా మాసవారి పరీక్షల లో విద్యార్థుల ప్రగతిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతీనెలా 27న పాఠశాల స్థాయిలో, 28న మండల స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించి వివరాలను ఆన్‌లైన్‌లో యాప్‌లో పొందుపరుచాల్సి ఉంటుందని అలాగే ఎఫ్ఎల్ఎన్‌కి సంబంధించి ఆరు నాన్ నెగోషియబుల్స్ కనుగుణంగా పాఠ్యాంశ బోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ చుంచుకాల లింగారావు, సీఆర్పి రేవతి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి : ఎస్పీ గౌస్‌ఆలం



నవతెలంగాణ-కాజీపేట

విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. కాజీ పేట మండలం కడిపికొండ శివారులోని కేంద్రీయ విద్యాలయం వార్షిక దినోత్సవాన్ని శుక్రవారం విద్యాలయ ప్రిన్సిపల్ పి.సుభాషిని అధ్యక్షతన సంగీత అధ్యాపకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ గౌస్‌ఆలం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో తాము కూడా చదువుకున్నానని తెలిపారు. కేవీలో చదివే ప్రతి విద్యార్థి కళలు క్రీడలతో అన్ని రంగాలలో అద్భుతమైన ప్రతిభాపాటవాలు పెంపొందించి విజయాలు సాధిస్తారన్నారు. విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో విద్యాలయ సిసిఏ కో-ఆర్డినేటర్ కవిత, సంగీత అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్‌పిడిసిఎల్ సీఎండిగా వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టిఎస్ ఎన్పీడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కర్నాటి వరుణ్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం ఎన్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కంపెనీ డైరెక్టర్లు బి. వెంకటేశ్వర్‌రావు, పి.గణపతి, పి. సంధ్యారాణి, వి.తిరుపతిరెడ్డి, ఛీఫ్ విజిలెన్స్ అధికారి బి.జనార్ధన్, సిజిఎంలు బి.అశోక్‌కుమార్, టి.సదర్‌లాల్, టి.మధుసూదన్, వి. మోహన్‌రావు, కె.కిషన్, రాజు చౌహాన్, కె.ఎస్. గుట్ట, ప్రభాకర్ అశోక్, బీకంసింగ్, రవీంద్రనాథ్, అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

సిపిని కలిసిన సిఎండి

వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు పూలమొక్క నిచ్చి సిఎండి కె.వరుణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరుణ్‌రెడ్డిని సిపి అభినందించారు.

కలెక్టర్‌ను కలిసిన సిఎండి

హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను సిఎండి కె. వరుణ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందించారు. కలెక్టర్, సిఎండికి అభినందనలు తెలిపారు.

నేడు జపాన్ ఉద్యోగాలకు ఎంపిక

నవతెలంగాణ-సుబేదారి

నేడు జపాన్ ఉద్యోగాల ఎంపిక కు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ ఉపాధి శిక్షణ ,కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ జపాన్ ప్రభుత్వ పథకం- స్పెసిఫైడ్ స్కిల్డ్ వర్కర్స్ (ఎస్ ఎస్ డబ్ల్యూ) కింద జపాన్లో పనిచేసేందుకు అర్హత కలిగిన హెూటల్ మేనేజ్ మెంట్ సిబ్బందికి శిక్షణ ,నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డిఈవో తెలిపారు. జపాన్ లోని శక్తివంతమైన హాస్పిటాలిటీ రంగంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ కు ప్రతిస్పందనగా నెలకు రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. సురక్షితమైన , చట్టబద్ధమైన వలసమార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్‌కామ్‌అభ్యర్థులకు సహాయం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంలో టామ్ కామ్ నేడు ములుగు రోడ్డు జిల్లా ఉపాధి కార్యాలయం జిల్లాల్లో హెంటల్ మేనేజ్ మెంట్ జాబ్ పాత్రలకు అర్హులైన అభ్యర్థులను గుర్తించడానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందన్నారు. ఈ పాత్రలకు అర్హత సాదించడానికి, అభ్యర్థులు తప్పనిసరిగా హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీని కలిగి ఉండాలి, హోటల్ పరిశ్రమలో ఎఫ్‌బిగా అనుభవం, 22 నుండి 27 ఏళ్ల వయసు ఉండాలి. జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందించబడతాయన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులను అప్డేట్ చేసిన రెజ్యూమ్, సంబంధిత డాక్యుమెంట్లతో పాటు డ్రైవ్కు హాజరు కావాల్సిందిగా టామ్ కామ్ ఆహ్వానిస్తోందని అన్నారు. ఇతర వివరాలకు 7893566493, 9849639539, 9100798204 సంప్రదించాలని కోరారు.


అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-కాజీపేట

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతదేహం లభ్యమైన సంఘటన శుక్రవారం ఉదయం తెల్లవారుజామున కాజీపేటలో వెలుగు చూసింది. కాజీపేట సిఐ సార్ల రాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాజీపేట రహమత్ నగర్‌కు చెందిన కన్నె విజయ (68) గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో టిఫిన్ చేసి ఇంటి నుండి బయటకు వెళ్ళి సాయంత్రం 5గంటలైనా ఇంటికి రాకపోయేసరికి ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో, బంధువుల ఇంటి వద్ద వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదు. గురువారం రాత్రి 2 గంటల సమయంలో వారి ఇంటి సమీపంలో కుక్కలు అరుస్తుండడంతో విజయ కుమారుడు, కోడలు కుక్కలు ఉన్న ప్రాంతానికి వెళ్లి చూడగా డబ్బా టాకీస్ గల్లీలో దోలిమల్లయ్య ఇంటి వెనక దర్వాజ దగ్గర ఒక మనిషి పడి ఉండడంతో వీరు దగ్గరకువెళ్లి పరిశీలించగా తల వెనకాల తీవ్రమైన రక్తగాయంతో, కుడిచేతి మధ్య వేలు పగి లి ఉండి రోడ్డుపై రక్తపు మడుగులో పడి చనిపోయి ఉందన్నారు. మృతురాలు శరీరంపై ఉండే రెండున్నర తులాల బంగారు ఆభరణాలు లేకపోవడంతో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దోచుకొని విజయను హత్య చేసి రోడ్డుపై పడవేసిన వెళ్లినట్లు తెలిపారు. మతురాలి కుమారుడు అశోక్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు



నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద బైకును కారుఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి తలకు తీవ్రగాయాలయ్యాయి. పరకాలలో పనిని ముగించుకొని బైక్‌పై ఒగ్లాపూర్ గ్రామానికి వస్తుండగా గ్రామానికి చెందిన చిలువేరు కిషన్ 45 పవర్ గ్రిడ్ దాటిన తర్వాత బైక్ వెనుక నుండి కారు బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సై ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-దామెర

మండల కాంగ్రెస్ నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరిం చిన ఎస్సై కొంక అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాస మల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి : కలెక్టర్

- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం





నవతెలంగాణ-నయీంనగర్

దివ్యాంగులు ఆత్మవిశ్వాసం ముందుకు సాగుతూ విభిన్న రంగాల్లో రాణించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లామహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జీవితంలో అనేక సవాళ్లు ఎదురవుతుంటా యని వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాల న్నారు. మనోసంకల్పం ముందు శారీరక అవరోధం కాదని, సంకల్ప సిద్ధి, మనో ధైర్యమే విజయ సాధనాలని పేర్కొన్నారు. దివ్యాంగులు జీవితంలో అనుకున్నది సాధించగలమనే ఆత్మస్థైర్యంతో ఎల్లప్పుడు ముందుకుసాగాలన్నారు. జిల్లాలోని దివ్యాంగులు వివిధ క్రీడాపోటీల్లో పాల్గొని ప్రతిభను చాటడం అభినందనీయమన్నారు.

ఆకట్టుకున్న చిన్నారులు ...

పలువురు చిన్నారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పలు సినీ గీతాలకు నత్యాలు చేసి అందరిచేత అభినందనలు అందుకున్నారు. మల్లికాంబ మనో వికాస కేంద్రం చిన్నారులు.. దేవుళ్ళు చిత్రంలోని మీ ప్రేమ కోరే చిన్నారులం, అదేవిధంగా దేవతచిత్రంలోని వెల్లువచ్చే గోదారమ్మా తదితర సినీ గీతాలకు నత్యం చేసి ఆకట్టుకున్నారు. శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన చిన్నారి ఓం నమో వెంకటేశాయ చిత్రంలోని వేయి నామాల వాడ వెంకటేశుడా గీతానికి అద్భుతంగా నత్యం చేశారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు

దివ్యాంగులకు పరుగు, చెస్, క్యారమ్స్, షాట్ పుట్, జావెలిన్ త్రో, తదితర పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన చిన్నారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ అందజేశారు.

డీఎస్‌వో కె.మధురిమ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ అనితారెడ్డి, డిడబ్ల్యు కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి, నల్లెల్ల రాజయ్య, ధనుంజయ్‌కుమార్, రామకృష్ణ, అనిల్‌కుమార్, ఎన్‌వైకే ప్రతినిధి మచ్చరాజు, వేణుగోపాల్, డీడబ్ల్యువో సంతోష్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ భాస్కర్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, దివ్య, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్
- బీఆర్‌టీయూ నుండి సీఐటీయూలో చేరిన కార్మికులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఐక్యత, పోరాటం నినాదంతో సమస్యల మీద సీఐటీయూ నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తూ అనేక విజయాలు సాధించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ జీఎంహెచ్ లో పనిచేస్తున్న 60మంది శానిటేషన్ పేషెంట్ కేర్ బీఆర్టీయూ సెక్యూరిటీ గార్డు కార్మికులు రాగుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మెట్టు రవిల ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు చేరడం సంతోషకరమని పేర్కొన్నారు. రాబోయేకాలంలో కనీస వేతనాలు ఉద్యోగ భద్రతకోసం ఐక్య పోరాటాలని చేస్తామని రమేష్ అన్నారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇస్తూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో తమ సమస్యల పరిష్కారంలో బీఆర్‌టియూ విఫలమైందన్నారు. కార్మికులకు వేతనాలు పెంచలేదని కార్మికుల సమస్యలపై పోరాటం చేసే సీఐటియూలో చేరడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయి అనే ఉద్దేశంతో సిఐటియూ లో చేరుతున్నట్టు వారు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిఎంహెచ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మెట్టురవి, చీఫ్ అడ్వైజర్‌గా రాగుల రమేష్, అధ్యక్షులు కే.కళావతి, ప్రధాన కార్యదర్శి ఎ.అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా టీ.పుష్పమాల, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి విమల, నిమ్మల కోమల, ఎస్.తిరుపతి, సహాయ కార్యదర్శులుగా వీరమ్మ, షేక్ సాబేర, కోశాధికారిగా ఎ.రాజేష్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా స్వరూప, అనిల్, విజయ్ కుమార్, సంపత్, రాజు, అశోక్, పద్మలతోపాటు ఆసుపత్రి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో గందరగోళం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ వీసీప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు లు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మార్గంలో సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి పొందారని అంతేకాకుండా యూనివర్సిటీ టీచర్ల సమస్యలపై ప్రశ్నించిన అసోసి యేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ (అకూట్) అధ్యక్ష, కార్యదర్శిల పదోన్నతులను నిలిపివేసారని కేయూ అకూట్ కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి హైకోర్టును ఆశ్రయించారు. ఒకవైపు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ మిగితా ప్రొఫెసర్లకు అర్హత లేకున్నా పదోన్నతులు ఇచ్చిన విషయమై ప్రభుత్వం విచారణ కమిటీ వేయగా, మరొక వైపు కేయూ వీసీ, రిజిస్ట్రార్ అక్రమ పదోన్నతులపై హైకోర్టులో కేసు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ జూలై, ఆగష్టు, నవంబర్ లలో అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు పొందేందుకు వేరు వేరు సర్క్యులర్‌లు జారీ చేయగా, అర్హత కలిగిన టీచర్లు దరఖాస్తు ఫారాలను సమర్పించారు. వీసీ, రిజిస్ట్రార్‌లు కూడా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతికై దరఖాస్తు ఫారాలను సమర్పించారు. వీరిలో కొందరికి మాత్రమె కాల్ లెటర్లు పంపి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 2010 బ్యాచ్ లో ఉద్యోగం పొందిన టీచర్లకు , ఇంకా కొందరు టీచర్లకు కాల్‌లెటర్లు పంపక పోవడంతో అకూట్ బాధ్యులు అప్పట్లో కేయూ అధికారులను కలిసి వినతి పత్రం కూడా సమర్పించారు. అయినా కూడా అధికారులు స్పందించలేదు. ప్రొఫెసర్ పదోన్నతి కొరకు 16 మందికి, సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి కొరకు ఆరుగురికి మాత్రం కాల్ లెటర్లు పంపి గత సంవత్సరం డిసెంబర్ 19, 20 తేదీలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 16 మందిలో 14 మంది టీచర్లకు ప్రొఫెసర్ పదోన్నతి, ఆరుగురిలో ఐదుగురికి సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను డిసెంబర్ 28 రాత్రి 11 గంటలకు ఇవ్వగా అదే రోజు రాత్రి 11గంటలకు పోఫెసర్‌గా, సీనియర్ ప్రొఫెసర్ గా పదోన్నతులు పొందిన టీచర్లు జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చి జాయిన్ అయ్యారు.

అకూ ట్ అధ్యక్షుడు ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ మామిడాల ఇస్తారి లకు అన్ని అర్హతలు వున్నా వ్యక్తిగత కక్షలతో పదోన్నతి నిలిపివేసి అక్రమ మార్గంలో వీసీ, రిజిస్ట్రార్ లు సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి పొందడంపై అకూట్ కార్యదర్శి డా మామిడాల ఇస్తారి హైకోర్టును ఆశ్రయించారు. రిటైర్మెంట్ అయ్యేలోపలే వీసీ, రిజిస్ట్రార్ లు పదోన్నతులు పొందాలనే దురుద్దేశంతో పదోన్నతులు పొందారని హైకోర్టులో సంపర్పించిన అఫిడవిట్ లో పేర్కొన్నారు. వీసీ, రిజిస్ట్రార్ ల సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులలో అక్రమాలు !వీసీ, రిజిస్ట్రార్ లు ఏవిధంగా నిబంధనలను అతిక్రమించి సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు పొందారో అఫిడవిట్ లో పొందుపరిచారు: వీసి, రిజిస్ట్రార్ లు పదోన్నతుల ఇంటర్వ్యూలకు హాజరు కావాలంటే నోటిఫికేషన్ తేదీ నుండి చివరి వరకు వీసీ, రిజిస్ట్రార్ లు తమ పదవుల్లో ఉండకూడదు. ప్రభుత్వం లేదా గవర్నర్ ఇంచార్జీ వీసీ ని నియమించాలి. ఇంచార్చి వీసీ నియామకం జరిగాక ఇంచార్చి రిజిస్ట్రార్ ను నియమించాలి. కాని ప్రస్తుత వీసీ, రిజిస్ట్రార్ లే నోటిఫికేషన్ ను వారే జారీ చేసుకొని వారే దరఖాస్తు ఫారాలను సమర్పించుకొని, వారి పర్యవేక్షణలోనే వారి దరఖాస్తూ ఫారాలను స్క్రూటినీ చేసుకొన్నారు.

సెలెక్షన్ కమిటీ ప్రొసీడింగ్స్ లపై, పదోన్నతుల మార్కులపై, ఇద్దరు టీచర్లకు పదోన్నతి నిలిపి వేయడం మొదలగు విషయాలపై పాలక మండలి సమావేశంలో చర్చించాలి. అటువంటి చర్చలు జరగడానికి పాలక మండలి సమావేశం నిర్వహించలేదు. సెలెక్షన్ కమిటీ ప్రొసీడింగ్స్‌ను పాలక మండలి సభ్యుల ఇంటింటికి, కార్యాలయాలకు తిరిగి చర్చకు ఆస్కారం ఇవ్వకుండా పాలక మండలి సభ్యలను ఒప్పించి ప్రొసీడింగ్స్ పై ఆమోదం ముద్ర వేయించారు. వీసీ, రిజిస్ట్రార్ లు పదోన్నతుల కొరకు అభ్యర్తులగా వుండి, వారిసెలెక్షన్ కమిటీ ప్రొసీడింగ్స్ ను కూడా వారె పాలక మండలి సభ్యుల దగ్గరకు తీసుకువెళ్ళి సంతకాలు చేయించుకోవడం అక్రమం. యూనివర్సిటీ చట్టం 1991 ప్రకారం పదోన్నతుల విషయాలు తప్పని సరిగ్గా పాలక మండలి సమావేశంలో చర్చించాలి. ప్రొసీడింగ్స్ ఆమోదం తప్పనిసరిగ్గా ఫిజికల్ సమావేశంలోనే ఆమోదించాలి.

ఎమెర్జెన్సీ మీటింగ్ పేరు మీద ఇంటింటికి వెళ్లి పాలక మండలి సభ్యుల సంతకాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధం. వీసీ తన పదవీ విరమణ రోజుకు ఒక రోజు ముందే తను సీనియర్ ప్రొఫెసర్ అయ్యేట్లు పథక చేయడం అక్రమం. పై కారణాలను చెప్తూ అక్రమంగా సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు పొందిన వీసీ, రిజిస్ట్రార్ ల పదోన్నతులను రద్దుచేసి, వ్యక్తీ గత కక్షలతో పదోన్నతులను నిలిపి వేసిన వారికి వెంటనే ప్రమోషన్లు ఇచ్చేలా ఆదేశించాలని రిజిస్ట్రార్ మరియు వీసీ లను ప్రతివాదులుగా చేస్తూ దాఖలయిన కేసు జనవరి 10 న విచారణకు రానుంది. ఇప్పటికీ 7 నెలలు గడిచినా హైకోర్టులో యూనివర్సిటీ అధికారులు కౌంటర్ వేయకపోవడం గమనార్హం.

గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నడికూడ

తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నాగారంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళి తే నాగారంకు చెందిన దూలం శ్రీనివాస్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగం గా శుక్రవారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో ఎడమ చేయి విరగి తీవ్ర గాయాలపాలయ్యా డు. స్థానిక కీతా కార్మికులు గమనించి చికిత్స నిమిత్తం పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి త రలించారు. శ్రీనివాస్‌కు ప్రభుత్వం అండగా నిలవాలని గీత కార్మిక సహ కార సంఘం అధ్యక్షులు ఏరుకొండ సంతోషం ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రస్థాయి టీటీకి శాయంపేట విద్యార్థులు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులు అండర్-17, అండర్-14 విభాగంలో ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీలత, పీఈటి కరిత తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని జిఎస్ అకాడమీలో ఎస్‌జీ ఎఫ్‌ఐ ఆధ్వ ర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు అండ ర్-17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న ఏ.భానుశ్రీ, జే.అర్చన, బి.హారిక, 9వ తరగతి చదువుతున్న ఎస్. అక్షయ, 8 వ తరగతి చదువుతున్న ఎస్. దీవెన ఎంపికైనట్లు తెలిపారు. అండర్ 14 విభాగంలో 7 వ తరగతి చదువుతున్న వి. అక్షయ, సిహెచ్. సోనీ ఎంపిక కాగా శుక్రవారం హెచ్‌ఎం శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐదు జిల్లాలకు కొత్త అడిషనల్ కలెక్టర్లు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాలకు కొత్త అడిషనల్ కలెక్టర్‌లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులనిచ్చింది. హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా రాధాగుప్త, ములుగు అడిషనల్ కలెక్టర్‌గా పి.శ్రీజ, జనగామ అడిషనల్ కలెక్టర్‌గా పర్మార్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్, మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా లెనిన్ వత్సల్ టోప్పో, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా పి. కధీరవన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును పలువురు కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసిన వారిలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్రాంనర్సింహారెడ్డి, హసన్‌పర్తి పీఏసీఎస్ మాజీ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు తోకల జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

20లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండలంలోని 16 గ్రామాల ప్రజలు ఇంటి, నల్లా పన్నులు ఈ నెల 20లోపు చెల్లించాలని ఎంపీవో సి.చేతన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఎంపీఓ పెద్దాపూర్‌లో ప్రత్యేక పన్నులవసూలు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఇంటి యజమానులు పన్నులు బకాయిలు లేకుండా చెల్లించి పారిశుద్ధ్య పనులు జరగడానికి, కార్మికుల వేతనాలు చెల్లించడానికి సహకరించాలని ఎంపీఓ చేతన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సకాలంలో పన్నులు చెల్లించకపోతే ఇంటి సామగ్రి జప్తు చేస్తామని తెలిపారు. ప్రజలు ఇంటి అస్సెస్మెంట్ నెంబర్‌తో ఆన్లైన్‌లోనూ, ఫోన్‌పే ద్వారా పన్నులు చెల్లించవచ్చని పూర్తి వివరాలు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవాలని కోరారు.

భారతదేశపు అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రిసెల్లర్‌గా అవతరించిన ఆప్ట్రానిక్స్



నవతెలంగాణ-వరంగల్

భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఏకైక అప్ట్రానిక్స్ బ్రాండ్ భాగస్వామి , 60 స్టోర్‌లతో భారతదేశపు అతిపెద్ద యాపిల్ భాగస్వామిగా అవతరించింది. ఆర్థిక సంవత్సరం 2024 చివరి నాటికి దాని స్టోర్ల సంఖ్యని 100కి చేర్చాలనే లక్ష్యంతో తమ కార్యకలాపాలు నిర్వహిస్తుందని అప్ట్రానిక్స్ సీ ఈ ఓ మేఘనాసింగ్ తెలిపారు. 2011లో బేగంపేట్‌లో ఒకే స్టోర్‌తో ప్రారంభమైన ఆప్ట్రానిక్స్, ఆపిల్ భాగస్వామిగా దేశవ్యాప్తంగా ఎదుగుతోందని,, ప్రస్తుతం 20 నగరాల్లో 60 రిటైల్ స్టోర్లు మరియు 16 సర్వీస్ సెంటర్లు సంస్థకు ఉన్నాయని, దేశవ్యాప్తంగా 600 మంది ఉద్యోగులతో, ఆపిల్ సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి ఆప్ట్రానిక్స్ కట్టుబడి ఉందన్నారు.ఆపిల్ విజన్ 2030కి అనుగుణంగా పర్యావరణం పట్ల బాధ్యతవహించే మొదటి ఆపిల్ ప్రీమియం భాగస్వామిగా కూడా ఆప్ట్రానిక్స్ నిలిచిందని, దీనితో పాటుగా ఈ-వ్యర్థాలను బాధ్యతాయుతంగా పారవేయడంపై అవగాహన కల్పించడంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. తమ మొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌తో, వారు తమ ఇ-వ్యర్థాలను పారవేసేందుకు వినియోగదారులను ప్రోత్సహిస్తూ చెన్నైలో ఇ-వేస్ట్ టవర్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమం పర్యావరణ సుస్థిరత పట్ల బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఆప్ట్రానిక్స్ ఇటీవల కార్పొరేట్ ఆపిల్ వ్యాపార పరిష్కారాలలోకి ప్రవేశించింది. మీరు స్టార్టప్ లేదా పెద్దసంస్థ అయినా, ఆప్ట్రానిక్స్ ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల విచారణల కోసం, ఆప్ట్రానిక్స్ వెబ్‌సైట్‌ను సందర్శించండి. వారు https://aptronixindia.com ద్వారా తన కస్టమర్‌లకు ఓమ్ని ఛానెల్ షాపింగ్ అనుభవాన్ని కూడా అందిస్తారు, జీవితకాల ప్రయోజనాలను అందిస్తూనే ఉండే క్లబ్ ఆప్ట్రోనిక్స్ లాయల్టీ ప్రోగ్రామ్‌ను పరిచయం చేసిన మొదటి ఆపిల్ ప్రీమియం పునఃవిక్రేత ఆప్ట్రోనిక్స్. మీరు లావాదేవీ విలువలో గరిష్టంగా 10 శాతం లాయల్టీ పాయింట్‌లను పొందవచ్చు, ఐ ఫోన్ ని గెలుచుకునే అవకాశాన్ని పొందవచ్చు న్నారు. తమ 60వ స్టోర్ మైలురాయిని జరుపుకోవడంలో భాగంగా, ఆప్ట్రానిక్స్ ప్రత్యేకమైన సోషల్ మీడియా పోటీని నిర్వహిస్తోంది. లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానంలో ఉన్న పార్టిసిపెంట్ సరికొత్త ఐ ఫోన్ 15 ప్రోని, రూ. 20,500 విలువైన బహుమతి వోచర్‌ల గొప్ప బహుమతి ప్యాక్‌ను గెలుచుకుం టారు. లీడర్‌బోర్డ్‌లో 2వ,3వ స్థానాల్లో ఉన్నవారు గిఫ్ట్‌వోచర్‌లతో పాటు వరుసగా ఆపిల్ వాచ్ సిరీస్ 8, ఎయిర్ పాడ్స్ ప్రోని గెలుచుకుంటారన్నారు. ఈ పోటీ డిసెంబర్ 14న ప్రారంభమై డిసెంబర్ 17న ముగు స్తుందని, మరింత తెలుసుకోవడానికి వారి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను చూడవచ్చని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

వాసవి గ్రామైఖ్య సంఘాన్ని సందర్శించిన అస్సాం బృందం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని వాసవి గ్రామైఖ్య సంఘాలను అస్సాం గ్రామీణ అభివృద్ధి శాఖ 15 మంది ఉద్యోగుల బృందం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఇక్కడ సంఘాలలో నిర్వహిస్తున్న ఆడిట్ విధానం, సంఘాల ఆర్థిక లావాదేవీల నిర్వహణ విధానం సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మొగులప్ప, అడిషనల్ డిఆర్‌డిఓ నురుద్దిన్, డీపీఎంఎస్ అనిల్, వరలక్ష్మి, సమ్మక్క ఏపీఎం శంకరయ్య, సర్పంచ్ చిట్ల స్వరూప, సీసీలు శ్రీకాంత్ రెడ్డి, మల్లేశం, వెంకట్, శ్రీమతి, ప్రసాద్, శ్రీధర్, విఓఏలు రేవతి, జ్యోతి, సరిత, రేణుక, విమల, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు.

మండల యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా నర్సింగ కిరణ్, జాయింట్ సెక్రటరీగా దమేరా నవీన్‌లను మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్ నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ అనిల్ గౌడ్ నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్, సీనియర్ నాయకులు దామెర నాగరాజ్, చిర్ర రవీందర్ రెడ్డి, లింగాల గణపురం మండల మైనారిటీ నాయకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సిగ్గుచేటు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-జనగామ



రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తానని టిఆర్ఎస్ నాయకులు అనడం సిగ్గుచేటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. శుక్రవారం జనగామలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పాతూరి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశంలో ముఖ్యఅతిథిగా కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల నియంతృత్వ రాచరిక పాలనను తెలంగాణ ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావడాన్ని చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. భరించలేని టిఆర్ఎస్ నాయకులు తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని భయపడుతూ పదిరోజులు కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని సీపీఐ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో ముంచడమే కాకుండా, అవినీతిలో నిండా మునిగినటువంటి బీఆర్ఎస్ నాయకులు నేడు విమర్శించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనిపించకుండా రహస్యంగా జీవితాన్ని గడుపుతూ ఎవ్వరికి అపాయింట్మెంట్ ఇవ్వకుండా ఒక రాచరిక పాలన నడిపినటువంటి నియంతృత్వ బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు కాంగ్రెస్ పార్టీని దాని మిత్రపక్షమైన సీపీఐని నమ్మి సంపూర్ణ మెజార్టీతో గెలిపించారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ చెప్పింది నిజమని నిరూపించే విధంగా, బీఆర్ఎస్ ఎంఐఎం, బీజేపీ పార్టీలు కలిసి కాంగ్రెస్ పార్టీని చీల్చి అధికారంలో వస్తామని చెప్పడంబీఆర్ఎస్ దివాళాకోరు, నీచమైన రాజకీయ విధానాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కి ఒక సిద్ధాంతం, నీతి, నిజాయితీ లేదని, పదవి కోసం ఎన్ని అడ్డుదారులైన తొక్కుతామని నిరూపించుకునే ప్రకటనలు రాష్ట్రస్థాయి సీనియర్ నాయకులు చేయడం, దాన్ని రాష్ట్ర అధినాయకత్వం ఖండించకపోవడం చూస్తే బీఆర్ఎస్ పార్టీ ఎంత హీనస్థితికి దిగజారిందో అర్థం చేసుకోవాలని శ్రీనివాస రావు అన్నారు. అలాంటి కుట్రలు కుతంత్రాలకు బీఆర్ఎస్ పాల్పడితే ఈ రాష్ట్ర ప్రజలు తిరిగి బీఆర్ఎస్‌ని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం ఆరు నెలల సమయం అయిన ఇచ్చి చూస్తే గౌరవప్రదంగా ఉండేదని, ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు సహనం కోల్పోకుండా ప్రజల దృష్టిలో గౌరవంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు గ్రామాలకు విస్తరించి పార్టీని బలోపేతం చేయాలని, పార్టీ సభ్యత్వాన్ని పెంచాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, అదిసాయన్న, జిల్లా నాయకులు మంగళంపల్లి జనార్ధన్, రావుల సదానందం, సోప్పరి సోమయ్య, జువారి రమేష్, కెమిడి మల్లయ్య, గుర్రం మధు, తేజావత్ విజయ పాల్గొన్నారు.



మంత్రి కొండ సురేఖను కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని మంత్రి నివాస గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మూరి వెంట కేమిడి రమేష్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



నెల్లుట్లను సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ దామంను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సువాసిని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. భ్రమరాంబిక ఎదురుగా ఉన్న పారిశుద్ధ్య పనులు వెంటనే శుభ్రం చేయాలి ఆదేశించారు. సర్పంచ్ స్వరూప రాణి భూపాల్ రెడ్డి కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్యే రామచంద్రునాయక్

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-చిన్నగూడూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ నియామకమయ్యారు. ఈమేరకు ఉత్తర్వులను ప్రభుత్వం వెల్లడించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సహకారం అందించిన మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ, ప్రధాన కార్యదర్శి సుధాగాని నగేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. విప్ నియామకంతో డోర్నకల్ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.



మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీతారాంపురం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురాలని యువ నాయకులు మామిడాల యశస్విని రెడ్డి గెలుపును కోరుతూ గత నెలలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు గ్రామ కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. అందులో భాగంగా భారీ మెజారిటీతో యశస్విని రెడ్డి గెలుపొందగా శుక్రవారం దుర్గమాత అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు వరికెల రతన్ మండల బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, మాజీ బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన వెంకన్న, బస్వ సోమన్న, ప్రవీణ్, జహంగీర్, ఎలుకపల్లి నాగరాజు, కాంటరీ హరీష్ ,రెడ్డిరాజుల యాకన్న, చింత శ్రీకాంత్, భాస్కర్, నిమ్మల గణేష్, తోలుపునూరి వెంకటయ్య, మాసంపల్లి సాత్విక్, గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ రెడ్డిరాజుల ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



అమరజీవి 71వ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అమరజీవి పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతిని మండలంలోని శివునిపల్లి గ్రామంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి కమల్ కుమార్ ఆధ్వర్యంలో మహాసభ జిల్లా మండల కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బెలిదే వెంకన్న, సన్నిధిలో జిల్లా కోశాధికారి అయిత బుచ్చిబాబు మాజీ మండలాధ్యక్షులు నాగబండి వెంకట్రాం నర్సయ్య, బెలిదే సతీష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ మాజీ డిప్యూటీ గవర్నర్ రామకృష్ణ, నూక రమేష్, శ్రీనివాస్, రవి కిషన్, శ్రీరాములు, మాణిక్యం, భువన్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-జనగామ

స్థానిక ఆర్యభట్ట హై స్కూల్‌లో శుక్రవారం అమ్మా, నాన్న, గురువు శతక పద్యాలు పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ చంద్ర, సృజన చంద్ర, అడ్మిన్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు కుమార్, రమాదేవి, శిరీష, వెంకట్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులను ఉపయోగించుకోవాలి

- 20న మండల సోషల్ ఆడిట్ ప్రజా వేదిక
- జిల్లా గ్రీవెన్స్ ఆఫీసర్ బెస్త అదాం

నవతెలంగాణ-మరిపెడ

ఉపాధిపనుల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన పేదలకు ఉపాధి లభిస్తుందని కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా గాంధీ రూరల్ ఎంప్లాయ్మెంట్ స్కీం జిల్లా గ్రీవెన్స్ ఆఫీసర్ బెస్త ఆదాం అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ సర్పంచ్ జినక మణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెస్త ఆదాం పాల్గొని మాట్లాడుతూ ఈ గ్రామంలో ఉపాధి పనులు కోసం సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతిపాదనలు పంపిస్తుండగా దానికి తగిన విధంగా పనులు కల్పించలేక పోయారని గ్రామస్థాయిలో ఉపాధి సిబ్బందిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. 2020 డిసెంబర్ నుండి 2023 డిసెంబరు వరకు 3 కోట్ల రూపాయల విలువగల పనులు కల్పించవలసి ఉండగా కేవలం 83 లక్షల రూపాయల పనులు మాత్రమే లేబర్ చేసినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుందన్నారు. ప్రజలు పని కావాలని దరఖాస్తు చేసుకోకపోవడంతో అవగాహన లోపం ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతుల కూలీలకు వ్యవసాయ పంట పొలాల్లో పనిచేయుటకు ఉపయోగించుకోని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అదే విధంగా ఈ నెల 20 మరిపెడ మండల కేంద్రంలో మండల సోషల్ ఆడిట్ సభ జరుగుతుందని తెలిపారు. గ్రామ సామాజిక తనిఖీ సభలో డిఆర్పీ అనిల్, పంచాయతీ కార్యదర్శిలు నిరోషా, ఎం.శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, వార్డు మెంబర్లు సధినిషరీఫ్, బోయిని నాగలక్ష్మి శ్రీనివాస్, పస్నాధుల అప్పన్న, కాపర్తి వీరన్న, పీఏసీఎస్ డైరెక్టర్ జినక యాకస్వామి, కారోబార్ అలవాల యాదగిరి, కూలీలు పాల్గొన్నారు.



గిరిజన పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకోవాలి
- తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ అల్లెం కోటి

నవతెలంగాణ-గూడూరు

ఏజెన్సీ గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న గిరిజన పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం కోటి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటి మధు అధ్యక్షతన జరిగిన సమావేశానికి సమావేశానికి ముఖ్య అతిథిగాతు దుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి హాజరై మాట్లాడారు. గత తెలంగాణ ప్రభుత్వం2018లో జూనియర్ పంచాయితీ కార్యదర్శి(జేపీస్) నోటిఫికేషన్ ఇచ్చినాటి నుండి తప్పుల తడకగా దశలవారీగా వివిధ రూపాల్లో పోస్టులు భర్తీ చేస్తూ ఏజన్సీ ప్రాంతంలో గిరిజనేతరులను కూడా ఏజెన్సీ ప్రాంత జీవో నెంబర్ 145ని నిర్వీర్యం చేస్తూ భర్తీ చేసిన వారిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించి ఏజెన్సీ ప్రాంత హక్కులను కాపాడాలని నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా నోటిఫికేషన్‌లో ఇచ్చిన విధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శిల పోస్టులను భర్తీ చేయకుండా ముందుగా మైదాన ప్రాంతంలో భర్తీ చేయటం, దశల వారీగా ఏజెన్సీ ప్రాంతంలో పోస్టులు భర్తీ చేయటం వలన పంచాయతీ కార్యదర్శులకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఏజెన్సీ పరిధిలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే గిరిజనేతర ఔట్సోర్సింగ్ కార్యదర్శిలను మైదాన ప్రాంతానికి తరలించి వారి స్థానంలో గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సీఆర్పీ చేయూత

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని బడీడు పిల్లలను గురించి,ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పెద్దవంగర, చిన్నవంగర గ్రామాల్లో ఉపాధ్యాయులు, సీఆర్పీలు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పెద్దవంగర గ్రామంలో బడి మానేసిన నలుగురు పేద పిల్లలను గుర్తించిన సీఆర్పీ నిరంజన్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్పించి, తన సొంత ఖర్చులతో పుస్తక సామాగ్రిని అందజేశారు. మండల కేంద్రానికి చెందిన పస్తం శ్రావణి 3 తరగతి, పస్తం శ్రీలత 1 తరగతి, పస్తం నవ్య 1 తరగతిలో చేర్పించారు. చిన్నవంగర గ్రామానికి చెందిన యాసారపు ముఖేష్‌ను 7 తరగతి అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఆర్పీ వేముల సంతోష్ చేర్పించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కళాధర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివించి నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వం పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని, పిల్లలను పనిలో పెట్టుకుంటే శిక్షార్హులవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన చిలుక మనోరమ్మ, దీకొండ యాదగిరి, చిలుక ఎల్లయ్యలు ఇటీవల వేరువేరు కారణాలతో మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్యలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. వారి వెంట మండల సీనియర్ నాయకులు శ్రీరాం సుదీర్, పీఏ సీఎస్ డైరెక్టర్ అనపురం రవి, బొమ్మకల్లు ఎంపీటీసీ బానోత్ రవీందర్ నాయక్, నాయకులు రాంపాక నారాయణ, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, యాదవ సంఘం నాయకులు నిమ్మల శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, అనపురం లక్ష్మీనారాయణ, అనపురం నీళ్ల యాకయ్య, చిలుక మహేష్, జలగం సోమయ్య పాల్గొన్నారు.



శబరిమలై బయలు దేరిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

41 రోజుల మండల దీక్ష అనంతరం పలువురు అయ్యప్ప స్వాములు శుక్రవారం అయ్యప్ప దర్శనార్థం శబరికి బయలుదేరారు. 34వ సారీ దీక్ష చేపట్టిన సీనియర్ గురుస్వాములు ఉల్లెంగల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక మహంకాళి అమ్మ ఆలయంలో పుచ్చ నరసింహమూర్తి గురుస్వామి శబరి యాత్రకు బయలు దేరిన అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ కార్యక్రమంలో మనోజ్ స్వామి, గుండా సుమంత్ స్వామి, సెల్ రాజు స్వామి, రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

మంత్రి సీతక్కను కలిసిన అంగన్‌వాడీ టీచర్‌లు

నవతెలంగాణ-గూడూరు

మంత్రి సీతక్కనుగూడూరు ఎస్ డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు శుక్రవారం రాత్రి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి నీలోఫర్ ఆజ్మీ కూడా కలిసి మంత్రి సీతక్కకు బోకే అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు తిరుపతమ్మ, రజియా బేగం, మంజుల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నెహ్రూ నాయక్

నవతెలంగాణ-పెద్దవంగర

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా నెహ్రూ నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సోదరుడు. గుర్తింపు లేకపోవడంతో గత ఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలో తమ్ముడి గెలుపులో కీలకంగా వ్యవహరించారు.



గుడిసెలు తొలిగిస్తే మా పోరాటం ఆగదు

- పేదలకు ఇళ్లు ఇంటి స్థలాలు దక్కేవారకు పోరాటం
- సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ నాయకులు జీ.నాగయ్య
- సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదల గుడిసెలను తొలగిస్తే సీపీఎం పోరాటం ఆగదని, పేదలకు ఇంటి స్థలాల కోసం పోరాటం కొనసాగుతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఎం భూ పోరాట కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం మహబూబాబాద్‌లోని సర్వే నెంబర్ 255/1లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను పోలీస్, రెవెన్యూ, ఫారెస్టు, మున్సిపాలిటీ అధికారులు మూకుమ్మడిగా గుడిసెలపై దాడి చేసి ఇప్పటికే 18 సార్లు కూల్చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు జీ.నాగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పేదల పట్ల అధికారుల తీరు మరలేదన్నారు. మహబూబాబాద్‌లో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించి కబ్జాలు చేసినా అధికారులు మాత్రం వాటిని వదిలేసి సంవత్సర కాలంగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నీరు పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే 18సార్లు గుడిసెలను తొలగించి అనేక అక్రమ కేసులు పెట్టడం దారుణమని అన్నారు. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే మహబూబాబాద్‌లో అక్రమణదారులు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని వారిపై చర్యలు తీసుకోగాలరా..? అని ప్రశ్నించారు. నిరుపేదల పట్ల వ్యవహరించిన తీరు, అక్రమ కేసులు, నిర్బంధాన్ని తెలంగాణ మానవ హక్కుల కమిషన్‌కు వివరిస్తామని తెలిపారు. గుడిసెలు తొలగించి కేసులు పెట్టినంత మాత్రాన మా పోరాటం ఆగదు అని ప్రజలకు భూమి దక్కేవారకు మానుకోట భూములను కబ్జా చేసిన అక్రమణ దారుల నుండి భూమి లాక్కొని నీరు పేదలకు పంపిణీ చేయలని లేని పక్షంలో ఎర్రజండా ఆధ్వర్యంలో గుడిసెలు వేపిస్తామని, ఇకనైనా గుడిసెవాసుల జోలికెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరన్న, టౌన్ కమిటీ సభ్యులు బానోత్ వెంకన్న, నాయకులు బుర్గుల లక్ష్మణ్, టీం లీడర్స్, గుడిసె వాసులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్యారెంటీలను అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం అభినందనలు అని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు కార్యాచరణ సన్నద్ధత రూపొందించుకొని ముందుకు సాగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీపీఎం నర్సింహులపేట మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను తక్షణమే ప్రారంభించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. స్థానికంగా అర్హులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇల్లు లేని పేదలకి ఇంటి స్థలాలతోటి ఇల్లు నిర్మాణానికి ఐదున్నర లక్షలు చెల్లించాలని కోరారు. పెన్షన్ 4000 రూపాయలు తక్షణమే ఇవ్వాని, రైతులకు రుణమాఫీ చేస్తూ కొత్త రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో జూనియర్, డిగ్రీ కాలేజీ ప్రారంభిస్తూ ప్రాథమిక హెల్త్ సెంటర్లో ఒక డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకం చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమాలను తక్షణమే ప్రభుత్వం చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ అమలయ్యే విధంగా చూడాలని, అమలు కాని పరిస్థితి వస్తే ఆందోళన పోరాటాలు తీవ్ర రూపం దాల్చాలని కోరారు. సీపీఎం పార్టీ దాని ప్రజాసంఘాలు సీఐటీయూ, కేవీపీఎస్, రైతు సంఘం అన్ని సంఘాలు భవిష్యత్తు ఉద్యమాలకు గ్రామ కమిటీల ద్వారా ఉద్యమాన్ని ఉవ్వెత్తున కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరన్న, సోమిరెడ్డి, యాకోబు, కాయిత వీరయ్య, నాయకులు మందుల యాకు, సీఐటీయూ నాయకులు యాదగిరి, కారపాటి వెంకన్న, రామేశ్వరం, జక్కుల లింగయ్య, కందుకూరి సుధాకర్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.





గోదాం భూమి పై విచారణ జరపాలి

- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వాటి పై విచారణ జరపాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ 2007లో సర్వేనెంబర్ 295/2లో పౌర సరఫరాల సంస్థకు ఏకరం రెండు గుంటల భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, దీనిపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడిందని బాలకృష్ణ ఆరోపించారు. కొంతమంది దళారులు ఆక్రమించుకొని ప్రహరీగోడ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి భూమి హద్దులు నిర్ణయించి పూర్తి స్థాయిలో విచారించాలన్నారు. అధికారులు ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని ఎమ్మార్వోకు వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎండి అబ్దుల్ రషీద్, పట్టణ నాయకులు మల్లెపాక యాకన్న, దయాకర్ వెంక న్న తదితరులు పాల్గొన్నారు.



'తొలిమెట్టు' విద్యార్థుల భవిష్యత్తుకు నాంది కావాలి

- చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్

నవతెలంగాణ-పెద్దవంగర

తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు నాంది కావాలని చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలను సీఆర్పీ వేముల సంతోష్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల బోధన తీరు, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతన్న విద్యార్థులకు కనీస సామర్థ్యాలను ప్రాథమిక స్థాయిలోనే నేర్పించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా సామగ్రిని ఉపయోగిస్తూ బోధన చేపట్టాలని, తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టుల్లో లక్ష్యాలను సాధించేందుకు తొలిమెట్టు కార్యక్రమం దోహదపడుతుందని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, తొలిమెట్టు బోధన విధానాల పై ఇచ్చిన సూచనలను ప్రతీ ఉపాధ్యాయుడు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగమణి, ప్రతిభ పాల్గొన్నారు.



అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్‌ల నియామకం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వల్లపు నాగరాజు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హెచ్చు మనోజ్‌ను నియమించినట్లు గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు తెలిపారు. జిల్లా యూత్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి ఆదేశాలతో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాఅధ్యక్షులు చిట్టె వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, కార్యదర్శి అక్రేమ్ వీరస్వామి, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి రసూల్, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీను, గోపగాని మహేందర్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి హెచ్చు శివ, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్, మండల కుమార్, అజ్మీర మాన్సింగ్, అజ్మీర సురేష్, జన్ను రాజు, సజహన్, నాగేల్లి వీరస్వామి, కరుణాకర్, నీలం విన య్, సుర జగదీష్, ద్రావిడ్ పాల్గొన్నారు.



ఫ్రీ బస్సు మీద ఆటో డ్రైవర్ల గుస్సా

- జాతీయ రహదారిపై రాస్తారోకో

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం మీద ఆటో డ్రైవర్లు గుస్సా చెందుతున్నారు. ఆసంఘం అధ్యక్షులు రాజారపు జైపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారిపై ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పూర్తిగా రద్దు చేయాలని, ఆటో కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. బస్సుల్లో మహిళలకు ఫ్రీఅనడంతో తమ ఆటోలు ఎక్కేవారు లేరని, తమ బతుకులు ఏమి కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తమ పొట్టను కొట్టడం న్యాయమా..?అని ప్రశ్నించారు.ప్రభుత్వంతమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాదం భీమయ్య, ఎండి.మథిన్, గుర్రం మధు, కిషన్, వేణు, సురేష్, సంగీత్, విజయ్,గంగరాజు, మహేందర్, సమ్మయ్య, చిన్నా, హరి, ఎల్లయ్య, యాదగిరి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్న గూడెం గ్రామంలో అయ్యప్ప 18వ నారికేల మహా పడిపూజ తొర్రూర్ గురుస్వాములు శివశర్మ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 18 సంవత్సరాలు మాల ధరించిన గురు స్వాములు పాశం రమేష్ రాణి, గురుస్వామి గాండ్ల సుధాకర్ మంజుల నారికేల మహా గణపతి కలిసా గోపూజ అభిషేకాలు, మహా పడిపూజ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత పెద్ద పడిపూజ కార్యక్రమం ఈ రామన్నగూడెం గ్రామంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. దీనికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాలకుర్తి అయ్యగారు సునీల్ శర్మ సాకేత్ శర్మ, వివిధ గ్రామాల నుంచి గురుస్వాములు, అయ్యప్పలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ గ్రామానికి చెందిన అయ్యప్పలు ఆకుతోట సతీష్, కాసం రంజిత్, వెంకటేశ్వర్ రెడ్డి, అశోక్, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రవీణ్, దేవేందర్, యాకయ్య, మల్లయ్య, వెంకన్న, అయ్యప్పలు పాల్గొన్నారు.

రేగడి మట్టి అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలి

- ఇరిగేషన్, తహసీల్దార్, పోలీస్ శాఖ అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో రేగడి మట్టి అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కాంగ్రెస్ నాయకులు జినక ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జినక ఉపేందర్ మాట్లాడుతూ అబ్బాయిపాలెం గ్రామ వార్డు మెంబర్ కట్ట రవీందర్ జేసీబీ ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.గత ఎండాకాలంలో ఖరీదుకుంట చెరువు నుండి రేగడిమట్టి బోడాతండాలో అక్రమంగా నిలువజేసి ఆ మట్టిని ఇటుక బట్టీల వ్యాపారులకు వందలాది టాక్టర్లుఅమ్ముతున్నారని ఉపేందర్ ఆరోపించారు.ఒకట్రాక్టర్ 1800 రూపాయలు చొప్పున ఇటుక బట్టి వ్యాపారులకు అమ్ముకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈఅక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని ఉపేందర్ ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జినక వీరయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జినక యాకస్వామి, షరీఫ్, చిన్నా ఉప్పీ, అలవాల శ్రీనివాస్, బోడ సోమన్న, బోడ బాలు, తదితరులు ఉన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన మాల మహానాడు నేతలు

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మల్లు భట్టి విక్రమార్కను ప్రజా భవన్‌లో కలిసినట్లు జాతీయ మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్ తెలిపారు.శుక్రవారం మాల మహానాడు నేతలు ప్రజాభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి హర్ష వ్యక్తం చేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కుల ఆధ్వర్యంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి ఎస్సీ మాల కులానికి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లోను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జేల్లా ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, డివిజన్ నాయకులు ఎన్నమల్ల రాకేష్,అర్థంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినీలకు షీ టీం అవగాహన సదస్సు

నవతెలంగాణ-గూడూరు

విద్యార్థినీలు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని షీ టీం ఎస్ఐ సునంద అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాలలోని విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినిలు విద్యార్థులు దశలో తీసుకోవలసిన పనులు జాగ్రత్తలు గురించి తెలిపారు. మహిళలు, విద్యార్థిని ఎ ఆపదలో ఉన్నప్పుడు100 డయల్ చేయాలని, మహిళలు ప్రయాణాలు చేసేటప్పుడు ఏదన్నా ఆపద వచ్చిందంటే ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ ద్వారా షీ టీంను సంప్రదించాలని, విద్యార్థినిలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఎస్సై శ్యాంసుందర్,హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ ఐలయ్య, నవీన్, షీ టీం కానిస్టేబుల్స్ రమేష్, మహిళా పోలీస్ సిబ్బంది పార్వతీ, ఉర్మిళ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కను నెల్లికుదురు మండల వైస్ ఎంపీపీ జల్ల వెంకటేష్ శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క మంత్రి పదవి చేపట్టడం పట్ల సంతోషంగా ఉందన్నారు. సీతక్కకు మంత్రి పదవి రావడంతో గ్రామీణప్రాంత ప్రజలకున్యాయం జగురుతుందన్నారు.

మండల కేంద్రంలో క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలోని మర్రిగూడెం ఆటో అడ్డ సెం టర్‌లో క్షుద్ర పూజలు శుక్ర వారం కలకలం రేపాయి. గు రువారం రాత్రి అగంతకులు మర్రిగూడెం-డోర్నకల్ మూలమలుపు వద్ద పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, ఎర్రటి వస్త్రాలు, బొమ్మ, నిమ్మకాయలతో పూజలు నిర్వహించిన ఆనవాళ్ళు కనిపించడంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురైయ్యారు.

విద్యార్థి దశ నుండే శాస్త్రీయ విద్యను అందించాలి

సమాజంలో మూఢనమ్మకాలు వేళ్లనుకుని పోయి ఇంకా ప్రజలను అజ్ఞానం వైపు నడిపిస్తున్నాయని విద్యార్థి దశనుండే విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించాలని జన విజ్ఞాన వేదిక మండలాధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో క్షుద్ర పూజలు చేసిన ఆనావాళ్లను శుక్రవారం పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు.ఇలాంటి ఘటనలు పునరుత్తం కాకుండ మహరాష్ట్ర, కర్ణాటకలో అమలు చేసినట్లుగా తెలంగాణలో మూఢ నమ్మకాల నిరోధక చట్టాన్ని వెంటనే తేవాలని డిమాండ్ చేశారు. మూఢ నమ్మకాలు పట్ల ప్రజలకు సంపూర్ణ కలిగించే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి అశాస్త్రీయ మైన ఘటనలు చూసి ప్రజలు భయాందోళనలకు గురి కావద్దని ప్రజలకు సూచించారు.

ఫిబ్రవరి 24, 25న బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్‌లో వచ్చే నెల ఫిబ్రవరి 24, 25. బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్, బొడ్రాయి పునఃప్రతిష్ఠ కమిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని వేణు గోపాలస్వామి దేవాలయంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ కమిటీ సభ్యులు, పురో హితులతో చర్చించి నిర్ణయించారు. ఫిబ్రవరి 24న శనివారం ఉదయం 10 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, గోపూజ, స్వస్తివాచనం స్థలశుద్ధి కార్యక్రమం, మంట పరాధనలు తదనంతరం బొడ్రాయి దేవతకు జలాభిషేకాలు, సాయంత్రం 3 గంటల నుండి మూలమంత్ర హవనము, దుర్గా హవనము, పూజలు, ప్రదోష పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 ఆదివారం ఉదయం 8 గంటలకు ఉదయకాల పూజ, గణేశ, దుర్గాదేవి, రుద్ర హోమాలు 11:30గంటలకు పూర్ణాహుతి కుంభాభిషేకం మహదాశీర్వచనం, పంచ బోనముల సమర్పణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని కుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్ధన్, మాలె నాగేశ్వర్ రావు, అనుమాల వెంకటేశ్వర్లు, ఎడ్ల రమేష్ కర్పూరపు గోపి, ఆకుల హ రిప్రసాద్, డౌలాగర్ శంకర్, పురోహితులు పాల్గొన్నారు.

బైక్ పై నుండి పడి టిఆర్ఎస్ నాయకుడు మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని పాకాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ ముఖ్య నాయకుడు కడప కొండ సోమిరెడ్డి (65) బైక్ పై నుండి పడి మృతి చెందిన సంఘటన మండలంలోని పాకాల గ్రామంలో సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలుఉన్నాయి సాయంత్రం సమయంలో కొడకండ్లకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పిన సోమిరెడ్డి కొడకండ్లకు వెళ్లి తిరిగి పాకాల గ్రామానికి వస్తున్న సమయంలో పాకాల మూలమలుపు వద్ద బైక అదుపుతప్పి ప్రక్కనే ఉన్న బోర్‌ను గుద్దుకోవడంతో 108లో జనగామ ఏరియా ఆసుపత్రి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు.

అదనపు కట్నం కోసం వేదింపులు

- పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల



అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తమామలు, ఆడపడుచు లపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని వివాహిత శృతి బాయ్ పోలీసు అధికారులను కోరారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన తేజావత్ చిలక బాబు-రూపాబాయిల కూతురు తేజావత్ శృతి బాయ్ తన భర్త, అత్తమామలు, ఆడపడుచు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని శుక్రవారం స్దానిక విలేకరులకు ఎఫ్ఐఆర్ కాపీని చూపిస్తూ గోడు వెల్లబోసుకున్నారు. గత మూడున్నర సంవత్సరాల క్రితం హనుమకొండ జిల్లా శాయంపేటకు చెందిన ఏఎస్సై రగియనాయక్ కుమారుడు శంకర్ నాయక్‌తో వివాహం జరిగిందని తన భర్త,అత్తమామలు, ఆడపడుచు గత కొంత కాలంగా అదనపు కట్నం తేవాలని రకరకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారని పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులు ముగ్గురు పై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఎస్సై బానోత్ వెంకన్నను వివరణ కోరగా భాధితురాలు శృతిబాయ్ ఫిర్యాదు మేరకు గత వారం రోజుల క్రితం శృతి బాయ్ భర్త, అత్తమా మలు,ఆడపడుచు పై వరకట్న వేధింపుల క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల



గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరి నాయక్ డిమాండ్ చేశారు. స్దానిక పోస్టాఫీస్ ఎదుట చేపట్టిన గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మె శుక్రవారం నాల్గోవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతును ప్రకటించి మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పనికి తగ్గ వేతనం కల్పించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు చేయాలని కోరారు. తపాలా ఉద్యోగులకు పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులను12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతికి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు యం.శాంతి కుమార్, భూక్య ఫుల్ సింగ్, లకావత్ శ్రీను నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

హోటల్ మేనేజ్మెంట్లో విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలున్నట్లు ఉపాధి అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలు తెలిపారు హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హెూటల్ పరిశ్రమలో ఫుడ్, బెవేరేజెస్ సర్వీస్ చేసిన అనుభవం కలిగి ఉండి పాస్ పోర్ట్ ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ యగు 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ.హైదరాబాద్' వారి ద్వారా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.నెలకు 1లక్ష నుండి 1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో ఉద్యోగఅవకాశాలున్నాయని సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్ మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్‌కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందనిన్నారు.

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు డిసెంబర్ 16న జిల్లా ఉపాధి కార్యాలయం, ప్రభుత్వ ఐటిఐ (బాలుర), ములుగు రోడ్, హన్మకొండ, మోడల్ కెరీర్ సెంటర్, ప్రభుత్వ ఐటిఐ బాయ్స్ క్యాంపస్, ములుగు రోడ్, వరంగల్‌లో జరిగే ఎన్రోల్ మెంట్ డ్రైవ్‌కు 22 నుండి 27 సంవత్సరాల వయసు ఉన్నవారు తమ లేటెస్ట్ రెజ్యూం సంబంధిత డాక్యుమెంట్లతో హాజరు కావలసినదిగా జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

జపనీస్ భాషపై రెసిడెన్సియల్ శిక్షణ, జపాన్‌లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అందించబడునని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 7893566493, 9849639539, 91007 98204, నందు సంప్రదించగలని తెలిపారు.

వాలీబాల్ జాతీయస్థాయికి కత్తెర్ల బన్ని ఎంపిక



నవతెలంగాణ -మహాముత్తారం

శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ లో జరిగిన వాలీబాల్ ఆటలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కత్తెర్ల బన్నీ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల కర్ణాటకలో 18నుండి 23వరకు జరుగు ఛాంపియన్షిప్ 2023 పోటీలకు మహా ముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన కత్తెర్ల బన్నీ ఎంపిక అవ్వడం తొ పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెల 19న లక్నవరం

రబీ తైబందీ ఖరారు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 19న లక్నవరం చెరువు రబీ తైబందీని ఖరారు చేసినట్లు నీటిపారుదలశాఖ ఏఈ క్రాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏఈ క్రాంతి రైతులతో మాట్లాడుతూ రబీ తైబందీ సమావేశంను వెల్లడించారు. 19-12-2022 మంగళవారం ఉదయం 11గంటలకు గోవిందరావు పేట రైతు వేదికలో యాసంగి 2023-24 లక్నవరం కాలువలకు సంబంధించి తైబందీ సమావేశం నిర్వ హించడం జరుగుతుందని తెలపారు. గోవిందరావు పేట మండల ప్రజాప్రతినిధులు, రైతులు, విలేకర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

పాఠశాలల్లో 'బ్రేక్ ఫాస్ట్'కు.. బ్రేక్..?

- **అక్టోబర్‌లో ప్రారంభం....డిసెంబర్ లో నిలిపివేత**
- **విద్యార్థులకు తప్పని తిప్పలు నిధులు లేకనే ఆగిందా ?**

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు గత ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్ లో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఎలాంటి నిధులు విడుదల చేయకుండానే ఆగమేఘాలపై ప్రారంభించింది. అయితే నెల రోజులకే ఈ పథకం ఆభాసు పాలైంది. దసరా సెలవులకు ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి రెండు చొప్పున పాఠశాలలు ఎంపిక చేసింది.నవంబర్లో మండలానికి ఒక పాఠశాల చొప్పున ఎంపిక చేసినప్పటికీ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతమైతే బ్రేక్ ఫాస్ట్ పూర్తిగా నిలిచిపోయింది.

గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు వివిధ పనులు, పంట చెలకు వెళ్లడంతో చాలామంది విద్యార్థులు పస్తులతోనే ఉదయం బడికి వస్తున్నారు. మధ్యాహ్న భోజనం పెట్టేంత వరకు నిరీక్షించి నీరసించిపోతున్నారు. దీంతో అ సమయంలో చదువుపై శ్రద్ధ పెట్టకుండా ఉండటం, ఆరోగ్యం క్షిణించిపోతుండటంతో గత



ప్రభుత్వం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టింది.ప్రస్తుతం ఇది నిలిసి పోవడంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. ఉదయం బ్రేక్ పాస్ట్ లేకుండా వారు పాటశాలలకు వస్తున్నారు.మధ్యాహ్నం భోజనం వరకు అలాగే ఉండాల్సిన పరిస్థితి. పథకం నిర్వహణ కోసం ఒక్కొక్క విద్యార్థికి రూ.10.50 పైసల చొప్పున నిర్ణయించినప్పటికి విధివిధానాలు ఉత్తర్వులు జారికాలేదు.మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అదనపు భారం కావడంతో ఈ పథకాన్ని ప్రారంభించిన పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులే నిధులు సమకూర్చిన పరిస్థితి. ఈ బ్రేక్ పాస్ట్ కోసం ఖర్చు చేసిన డబ్బులకు సంబంధించి విద్యాశాఖ అధికారులు కానీ,ప్రభుత్వం కానీ నోరెత్తకపోవడంతో నిధులు సమకూర్చిన ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు లబోదిబోమంటున్నారు.

విద్యార్థులకు దక్కని ప్రయోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్కులు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న మాదిరిగానే అల్పాహారం పథకాన్ని ప్రారంభించగా మధ్యలోనే నిలిసిపోయింది.కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్ళతారా లేదా అన్న అయోమయం నెలకొంది. మండలంలో 5 జిల్లా పరిషత్, రెండు ప్రాథమికోన్నత,27 ప్రాథమిక,ఒక మోడల్, ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి.ఇందులో మొత్తం 1,853 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో బాలురు 922,బాలికలు 931 ఉన్నారు.

తాత్కాలికంగా బ్రేక్ : ఎంఈఓ దేవా నాయక్

అల్పాహారం పథకానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ప్రభుత్వం నుంచి దీనికి సంబంధించి ఎలాంటి నిధులు రాకపోగ, కొత్త ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. తదుపరి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతాం.



పీఎం ఈజిపిపథకం గొప్ప అవకాశం

జిల్లా అదనపు కలెక్టర్ నాగ పద్మజ

నవతెలంగాణ - ములుగు

పీఎం ఈజీపీ పథకం నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశామని జిల్లా అదనపు కలెక్టర్ నాగ పద్మజ తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ నాగ పద్మజ హాజరై మాట్లాడారు. అర్హత కలిగిన యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి కలిగిన యువత www.kviconline.gov.in/pmegpeportal/jps/pmegponline.jsp ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ పథకానికి సంబంధించిన రుణాల విధి విధానాలను తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువతి యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, లోన్ అడ్వైజర్ రాజేష్ , డిపిఎం సతీష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

- **తాడిచెర్ల పీఏసీఎస్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య**

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతులు దళారులను ఆశ్రయించొద్దని, పండించిన వరి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని తాడిచెర్ల పీఏసీఎస్ డైరెక్టర్ ఇప్ప మొండయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దతూండ్ల,అడ్వాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ -మహాముత్తారం



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహాముత్తారం బ్రాంచ్ ఆధ్వర్యంలో మహ ముత్తారం ప్రభుత్వ హై స్కూల్‌లో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కర్నూల్ కళాజాత వారితో బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్, క్రాప్ లోన్, పొదుపులోన్ హౌసింగ్ లోన్, ఎడ్యుకేషన్ లోన్, గోల్డ్ లోన్ రుణమాఫీపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనతోపాటు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సంతోష్, ఫీల్డ్ ఆఫీ సర్ రోహన్, అకౌంటెంట్ సాయిరాం, క్యాషియర్ లక్ష్మణ్, స్కూల్ హెడ్ మాస్టర్ మౌలానా, స్కూల్ ఉపాధ్యాయులు, కళాజాత బృందం సభ్యులు మెజీషియన్ రాఘవేంద్ర, డప్పు ప్లేయర్ తేజ కుమార్ పాల్గొన్నారు.

'50 మంది కూలీలు తగ్గకుండా చూడాలి'

నవతెలంగాణ-మహాముత్తారం



ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులకు రోజూ 50మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్ విజయలక్ష్మి సూచించారు. మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనఖీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష జరిపి కూలీలకు వెంటనే కూలీ డబ్బులు వచ్చేలా చూడాలని అన్నారు. బోర్ల గూడెం గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీ స్థలాన్ని పరిశీలించి పంచాయతీ కార్యదర్శి, వన సేవకులకు పలు సూచనలు చేశారు. అనంతరం పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించారు.ఆమె వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, ఏపీఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.



తపాలా శాఖ ఉద్యోగుల సమ్మె @ 4వ రోజు

నవతెలంగాణ-గణపురం

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులకు కనీస వేతనాలు, కనీస సౌకర్యాలు కల్పించనందుకు నిరసనగా తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారి సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తపాల ఉద్యోగులందరూ ములుగులో జరిగే సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు 8 గంటల పని కల్పించి పెన్షన్ తో సహా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్స్ పేరుతో ఉద్యోగులను వేధించడం ఆపాలని కోరారు. ఇన్సెంటివ్ లేకుండా ప్రతి పనిని వర్కులోడ్ కింద తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఓల్లాల కృష్ణ,శైలజ, సాయి, ధనుష్, సత్యనారాయణ, స్వరూప, విద్యావతి, తదితరులు పాల్గొన్నారు.



మండలంలో పరిశ్రమ నెలకొల్పాలి

- **ఎంపీపీ రాణిభాయ్‌రామారావు వినతి**

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలో పరిశ్రమ నెలకొల్పి మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఎంపీపీ రాణిబాయి రామారావు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని నూతన సచివాలయం కార్యాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మండలంలోని వందలాది మంది రైతులు తమ భూములను త్యాగం చేశారని ఈ నేపథ్యంలో మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులతో పాటు కన్నెపల్లి పంప్ హౌస్ పనులు నిరాటంకంగా సాగి పూర్తయ్యాయని తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దులోని మారుమూల మహాదేవపూర్ మండలంలోని అనేకమంది యువకులు ఇంటర్ వరకు చదివిపై చదువులు చదివే స్తోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు. మండలంలో పరిశ్రమ నెలకొల్పడం వల్ల భూ నిర్వాసితుల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందనిఅన్నారు. పరిశ్రమకు అవసరమ్మే నీరు విద్యుత్ అటవీ సంపదతో పాటు జాతీయ రహదారి సౌకర్యం ఉందని చెప్పారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, నాయకులు కోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఛలోఢిల్లీ మహాధర్నా విజయవంతం చేయాలి

- **ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు**

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 21న ఢిల్లీలో జరిగే ఎమ్మార్పీఎస్ టీఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ కార్యదర్శి రేణిగుంట్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో చలో ఢిల్లీ కరపత్రాల ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీజేపీ పార్టీ 2014 లోకసభ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి 10ఏండ్లు గడుస్తున్నా వర్గీకరణ బిల్లు ఊసే లేదని అన్నారు. నిన్నటికి నిన్న తెలంగాణ శాసనసభ ఎన్నికలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ తరుపున ప్రచారానికి వచ్చి ఎస్సీ వర్గీకరణ అమలుకై కమిటీ వేస్తామని చెప్పి కాలయాపన చేసి మోసం చేశారని మండిపడ్డారు. తక్షణమే ఈ పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుంటే జాతీయ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటమే లక్ష్యంగా పని చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్, అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ, భూపాలపల్లి మండల అధ్యక్షులు నేరుపటి అశోక్ మాదిగ, మండల నాయకులు బోడికల సమ్మయ్య, సప్పిడి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ గల సీఐటీయూను ఆదరించాలి

- **సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య**

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కార్మిక సంఘాలలో నీతి, నిజాయితీ కలిగిన ఏకైక కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)ను ఆదరించి, రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏరియా వర్క్ షాప్, కేటికే ఓసి-2 గనులలో ఏరియా బ్రాంచ్ అధ్యక్షుడు తొగరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో రాజయ్య హాజరై ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై, సింగరేణి సీఐటీయూ కార్మిక హక్కులపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు ట్రాన్స్‌కో, జెన్కోల ద్వారా చెల్లించాల్సిన రూ.29వేల కోట్లు పోరాడి సాధిస్తామని అన్నారు. కార్మికులకు మిషన్ భగీరథ నీళ్లను అందిస్తామని, సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించడం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేపిస్తామని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బంధు సాయిలు మాట్లాడుతూ కోల్ ఇండియాలో జరిగిన బొగ్గు గని కార్మికుల ఒప్పందాలను



సింగరేణి కార్మికులకు అమలు చేయించడంలో గెలిచిన కార్మిక సంఘాలు విఫలమ చెందాయని అన్నారు. కోల్ ఇండియాలో పెర్క్స్ అలవెన్స్ పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించడం, ప్రమోషన్ పాలసీలు తదితర 13 డిమాండ్లను ఒకే దఫాలో సాధిస్తామని చెప్పారు. అత్యంత విశ్వసనీయ కార్మిక సంఘం సీఐటీయూని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంగి సురేష్, రమేష్ , శ్రీకాంత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతర విజయవంతానికి పూజారులు, అధికారులు కృషి చేయాలి

- **ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

నవతెలంగాణ- తాడ్వాయి



వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరుగు మేడారం మహా జాతరకు పూజారులు, అధికారులు అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేద్దామని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. శుక్రవారం ఏటూర్ నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్‌తో కలిసి, మేడారం ఐటీడీఏ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో పూజారులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వన దేవతలను గద్దెల పైకి తీసుకొచ్చే క్రమంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పూజారు లు మాట్లాడుతూ... పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజు, కొండాయి నుండి గోవిందరాజులు తీసు కొచ్చేటప్పుడు గత సంవత్సరం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కొండాయి సర్పంచ్ సమ్మక్క పూజారి కాక వెంకటేశ్వర్లు మాట్లా డుతూ.. కొండాయి గ్రామం నుండి పగిడిద్దరాజును తీసుకువచ్చేటప్పుడు తమ గ్రామాలకు రోడ్ల సౌకర్యం సరిగా లేదని, సీసీ రోడ్లు నిర్మించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ భద్రత కల్పించాలని కోరారు. స్థానిక మేడారం పూజారులు మాట్లాడుతూ మేడారం జాతర వైభ వంగా జరిగిన అనంతరం పారిశుద్ధ్యంతో, రెండు పంటలను నష్టపోయి



గ్రామస్తులు ఇబ్బంది పడుతు న్నారని అన్నారు. ఊరట్టం తరువాత స్థానిక పరిసరాల గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పూను గొండ్ల నుండి పగిడిద్ద రాజును తీసుకొచ్చేటప్పుడు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడతాయని, చాలా దూరం నుంచి నడుచుకుంటూ రావాలి కాబట్టి మధ్యలో విశ్రాంతి భవనం, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ... సమస్యలు అన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకల సౌకర్యాలు కల్పించి జాతర విజయవంతానికి కృషి చేస్తామన్నారు. పూజార్లు వనదేవతలను తీసుకొని గద్దెల పైకి తీసుకొచ్చే సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా వివిధ సంబంధిత శాఖ అధికారులు సహకరించాలని కోరారు. అలాగే మేడారంలో పారిశుద్ధ్యం, విద్యుత్తు, త్రాగునీరు, ట్రాఫిక్, శాంతిభద్రతలు, భక్తులకు సులువుగా దర్శనాలు జరిగే విధంగా సమన్వయంతో కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిడం బాబురావు, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఏపీవో వసంతరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత విద్యుత్, శాఖ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మల్సూర్, డిపిఓ వెంకయ్య ఎన్పీడీసీఎల్ డీఈ పులుసుం నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూస్ డీఈ వెంకట్ సతీష్, స్థానిక తహసీల్దార్ తోట రవీందర్, ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్, ఐబీ డీఈ ఎగ్గడి సదయ్య, ఎస్ఓ రాజ్‌కుమార్, పీఓసీసీ అల్తాఫ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, ఆర్ఐ సురేష్, బొప్ప సమ్మయ్య, దేవదాయశాఖ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ట్రైబల్ వెల్ఫేర్, విద్యుత్ వివిధ శాఖల అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే పీఆర్ఓ రాజనీతి స్ట్రాటజీస్(రాష్ట్ర) ప్రశంసలు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజనీతి స్ట్రాటజీస్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిఆర్ఓ శ్రీనివాస్ రాష్ట్ర ప్రశంసలు అందుకున్నారు శుక్రవారం హైదరాబాదులోని లకిడికపూల్‌లోని ఓ హెూటల్‌లో రాజనీతి స్ట్రాటజీస్(రాష్ట్ర) కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పీఆర్ఓ శ్రీనివాస్‌కు రాజనీతి స్ట్రాటజీస్(రాష్ట్ర) సంస్థ సీఈవో ఎర్రబెల్లి రజనీకాంత్ మెమెంటోతో పాటు ప్రశంసా పత్రం , ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో ఎర్రబెల్లి రజనీకాంత్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా మా సంస్థ ద్వారా భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు దగ్గర అంకిత భావంతో పనిచేసి, ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు పీఆర్వో అహర్నిశలు శ్రమించిన శ్రీనివాస్‌కు రాజనీతి స్ట్రాటజీస్(రాష్ట్ర) కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో అందరి సమక్షంలో అభినందించి, మెమెంటోతో పాటు ప్రశంసా పత్రం ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రాజనీతి స్ట్రాటజీస్(రాష్ట్ర) ప్రజల నాడిని ఒడిసిపట్టిందని, అత్యంత శాస్త్రీయతో చెప్పిన అంకెలే అక్షర సత్యాలు అయ్యాయని వారు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సర్వేలు జరపడం, వాటిని విశ్లేషించడంలో తమ సంస్థ అత్యంత విశ్వసనీయమైందని మరోసారి నిరూపణ అయిందని అన్నారు. సంస్థలో పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర శాసన సభ, శాసన



మండలినుద్దేశించి ప్రసంగించేందుకు రాష్ట్ర శాసన సభకు విచ్చేసిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్‌కు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, శాసన వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతం పలికారు. అనంతరం, మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ లు గవర్నర్ ను స్పీకర్ వేదిక వద్దకు సాదరంగా తీసుకువెళ్లారు. జాతీయ గీతాలాపన అనంతరం ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించారు.

70కి పైగా కార్మిక హక్కులు సాధించిన ఏకైక సంఘం టీబీజీకేఎస్ : సమ్మయ్య

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి చరిత్రలో 70 కి పైగా కార్మిక హక్కులు సాధించిన ఏకైక కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) అని ఆ సంఘం భూపాల పల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని కేటీకే వన్ ఇంక్లైన్ నందు టి బి జి కే ఎస్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా సమ్మయ్య హాజరై మాట్లాడారు. గత 12 సంవత్సరాలుగా గుర్తింపు సంఘం గా ఉంటూ దాదాపు 70 కి పైగా కార్మిక హక్కులను యాజమాన్యాన్ని ఒప్పించి ఒక్కరోజు కూడా సమ్మె నోటీసు ఇవ్వకుండా సాధించిన ఘనత టి బి జి కే ఎస్ ది అని వివరించారు. జాతీయ సంఘాల మని చెప్పుకునే కార్మిక సంఘాలు కార్మికులకు ఒక రూపాయి లబ్ధి చేకూర్చాలంటే , సమ్మెల పేరుతో కార్మికులను వేలాది రూపాయలు నష్టపోయేలా చేసేవని ఏకిపారేశారు. కార్మికులకు నష్టం చేకూర్చే అలాంటి సంఘాలు కావాలా? కార్మికుల హక్కులను ఒక ధర్నా గానీ , ఒక రాస్తారోకో కానీ, ఒక సమ్మె కాని చేయకుండానే సాధించిపెట్టే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కావాలా? ఆలోచించుకోమని అన్నారు. ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో కార్మిక పక్షపాతి కార్మిక సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బాణం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సంఘాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట



ఇటీవల గుండెపోటుతో మరణించిన బేరుగు నర్సయ్య కుటుంబానికి శుక్రవారం శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిష నాగ రమేష్ ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సంధర్భంగా బాడిష నాగ రమేష్ మాట్లాడుతూ కత్తిగూడెం గ్రామానికి చెందిన బేరుగు లచ్చినర్సయ్య కుటుంబ పోషణ కోసం హైదరాబాద్ వెళ్లాడని ఇటీవల జరినగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి మండలానికి వచ్చిన ఆయన ఓటు వేసిన అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడని తెలిపాడు. నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 2500 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మనుబోతుల రామకృష్ణ , మండల సంతోష్, గాజర్ల రవితేజ, గోళ్లమూడి సుధీర్, మినిగు సాయి, గాజర్ల రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు మోక్షమెప్పుడో ?

- పదేళ్లుగా జారిచేయని ప్రభుత్వం.
- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రేషన్ కార్డు అందని ద్రాక్షగా మారింది.దరఖాస్తు చేయడం, ప్రజావాణిలో పిర్యాదు చేయడం, ఆపై కార్యాలయాల చుట్టు తిరిగి నిరాశగా వేనుదిరిగిపోవడం తంతుగా మారింది. బోగస్ కార్డులు ఏరివేసేందుకు 2019లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో అప్పటి నుంచి కొత్త కార్డుల జారికి బ్రేక్ వేసింది.అప్పటి నుంచి కొత్త కార్డులకు మోక్షం లేకపోగా కొత్తగా పెళ్ళైన వారు,సంతానం కలిగిన వారికి నిరీక్షణ అనివార్యమవుతోంది. గతంలో అవకాశమిచ్చినా పౌరసరఫరాల శాఖ నిర్లక్ష్యంతో వేలాదిమంది నిట్టూర్పిల్సిన పరిస్థితి. కొత్త ప్రభుత్వంలోనైనా త్వరగా కార్డులు వస్తాయని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కొత్త ప్రభుత్వంపైనే ఆశలు....

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో నూతన రేషన్ కార్డులపై ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.



బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ముద్రించి ఇవ్వలేదు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సందర్భంలోనే రేషన్ కార్డులు ఇచ్చింది.హుజరాబాద్ ఉప ఎన్నికల సమయంలో అప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి మాత్రమే ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఇచ్చింది. ఆ తరువాత రేషన్ కార్డులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారు మండలంలో వందలాది మంది ఎదురుచూస్తున్నారు.

అసలు ప్రక్రియ ఇది...

మీసేవా కేంద్రాల ద్వారా లబ్ధిదారులు దరఖాస్తులు చేయగా వాటిని ఆర్ఐ(గిర్దావర్) క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైతే తహశీల్దార్ కు నివేదిస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలకు మించని కుటుంబాలే అర్హులు. కుటుంబంలోని సభ్యులందరి ఆధార్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేయాల్సి ఉంటుంది.మీసేవలో స్వీకరించిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పలు దశల్లో క్షేత్రస్తాయిలోకి వెళ్లి నిశితంగా పరిశీలిస్తారు. అర్జీదారు ఆదాయ వనరులు, నివాస ప్రాతం తదితరాలపై అరా తీసి అర్హులనిపిస్తే కార్డు జారికి ఆమోదముద్ర వేస్తారు.

మండలంలో కార్డులు...

మండలంలో మొత్తం 19 రేషన్ దుకాణాలు ఉండగా రేషన్ కార్డులు 8,906 ఉన్నాయి.ఇందులో ఏఏవై సి కార్డులు 1,385,ఎఫ్ఎస్ సి కార్డులు 7,521,యూనిట్లు 24,709, నెలసరి బియ్యం సరఫరా 3,99,035.



మంత్రులను కలిసిన కేటీపీపీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, గిరిజన శాఖ, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూర్య సీతక్క, ఐటీ శాఖ అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సచివాలయం లోని వారి ఛాంబర్‌లలో కలిసి శాలువాలతో సన్మానించారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు ఆరెపల్లి మోహన్ వ్యవస్థాపకులు సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు మోరె కుమార్, బొమ్మకంటి రాజేందర్, తిరుపతి, సంపత్, సాయన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ సంస్థల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లామని, సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



ఆన్‌సాన్‌పల్లిలో సమగ్ర గ్రామసభ

- సమస్యలపై దరఖాస్తులు ఇవ్వండి
- సర్పంచ్ జగన్ నాయక్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ గుగులోత్ జగన్ నాయక్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి వెన్నెల ఆధ్వర్యంలో సమగ్ర గ్రామసభ,అన్ని శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గ్రామంలో అవినీతికి రహితంగా పాలన జరుగుతుందన్నారు. విద్య, వైద్య, రోడ్లు,మురికి కాల్వలు, పాఠశాలలు, అంగన్‌వాడిల్లో ప్రభుత్వం అందించే పోషకాహారాలు,మౌలిక వసతులపై అరా తీశారు.గ్రామంలో ఆసరా పింఛన్లు,రేషన్ కార్డులు,రోడ్లు,పంట పొలాల్లో రోడ్లు తదితర వాటి కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాధితులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.మూడు రోజులపాటు గ్రామపంచాయతీలో అన్ని సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ముఖ్యంగా యువత మద్యం,గుడుంబా, గంజాయి తదితర చెడు అలవాట్లను దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో 58 లీటర్ల గుడుంబా, 6గురిపై కేసులు, 2,500 లీటర్ల నల్లబెల్లం పానకం ధ్వంసం చెందినట్లు కాటారం ఎక్సైజ్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. గతంలో నాచారంలో గంజాయి పెంచుతున్న మొక్కలను పట్టుకున్నట్లుగా తెలిపారు.

ఉపాదిపై సోషల్ ఆడిట్...

గ్రామంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.40 లక్షల కందకాలు, కాల్వలు తదితర పనులపై సర్పంచ్ అధ్యక్షతన సోషల్ ఆడిట్ శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి జాబ్ కార్డులు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి స్వప్న, ఉప సర్పంచ్ స్వప్న, బిట్ అధికారి గీతా, వార్డు సభ్యులు,కరొబార్ శ్రీకాంత్, అంగన్ వాడి టీచర్లు,ఉపాది సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పోస్టుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏబీపీ) కింద జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మరియు పలిమెల బ్లాక్‌లకు (మండలాలకు) ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో (02)పోస్టుల నియామకం కోసం దరఖా స్తులను స్వీకరిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో అస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పోస్టు కోసం డిగ్రీ ఉత్తీర్ణత, డేటా విశ్లేషణ మరియు ప్రదర్శన నైపుణ్యాలను కలిగి ఉండాలని, సోషల్ మీడియాను ఉపయోగిం చడంలో పూర్తి అవగాహన, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ కలిగి ఉండాలన్నారు. డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌లో పని లేదా శిక్షణ పూర్తి చేసిన అనుభవం కలిగి ఉండాలని, మంచి నైపుణ్యతతో, స్థానిక భాష వచ్చి ఉండాలని, ఈ పోస్టులు 6 నెలల ప్రారంభ కాలానికి మొదలై దీనిని 12 నెలలకు పొడిగించే అవకాశం కలదని నెలకు రూ. 55, 000 గౌరవ వేతనం లభిస్తుందన్నారు. దరఖాస్తుదారులు మహాముత్తారం మరియు పలిమెల మండలాల నివాసి అయి ఉండాలన్నారు. అన్ని భౌతిక దరఖాస్తులను చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, జయశంకర్ భూపాలపల్లి (ఐడీఓసీ) రూమ్ నంబర్ ఎఫ్2కి ఆఫీస్ సమయంలో 22 డిసెం బర్ 2023న సాయంత్రం 5గంటలలోపు సమర్పించాల న్నారు. వివరాల కోసం 9866919526లో గాని, cpo.pjsr@gmail.com ఇమెయిల్ గానీ, క్యూర్ కోడ్‌ని స్కాన్ చేసి గాని వివరాలు నమోదు చేసి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

సారు...ఇదేం తీరు !

- పాటశాలపై కరువైన పర్యవేక్షణ

నవతెలంగాణ- కాటారం

పిల్లలకు విద్యా బుద్ధులు చెప్పాల్సిన ఓ టీచర్ విధులకు డుమ్మా కొట్టడం అలవాటుగా మార్చుకున్నాడు. ఓ వారామో..నెలో కాదండోయ్.. నిరంతరం సారు విధులకు డుమ్మా కొట్టడం పరిపాటిగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం. ఉపాధ్యా యుల ఉదాసీనత, గ్రామీణ ప్రాంత విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఇందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలనే నిదర్శనం. ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారనే ఉద్దేశం తో రాష్ట్ర ప్రభుత్వం జిపిఎస్ సిస్టంలో ఫోటో దిగి ఆన్లైన్లో పంపాలని నిబంధనలు పెట్టింది. అయినప్పటికీ కొందరు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం సమయంలో పాఠశాలకు హాజరై మిగతా సమయంలో ప్రైవేటు పనులు చేస్తూ అక్రమంగా డబ్బులు సంపాది స్తున్నారు. బుధ, గురువారం రెండు రోజులు నిఘా నిర్వహించగా ప్రధానోపాధ్యాయుడి తతంగం బయటకు వచ్చింది. ప్రధానోపాధ్యా యునితో పాటు మరో ఉపాధ్యాయుడు విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాలలో 12 మంది గిరిజన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వికలాంగుల కోటలో ఉద్యోగాన్ని సంపాదించిన సదరు ఉపాధ్యా యుడు నెలనెలా ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందుతూ గిరిజన విద్యార్థులకు శాపంగా మారాడు. పాఠశాలలో బాధ్యతలు చేపట్టిన నుండి ప్రతిరోజు ఉదయం 9:30 కు పాఠశాలకు వచ్చి ఆన్లైన్లో ఫోటో పెట్టి 10:30 కు ఇల్లు చేరుతున్నట్లు సాయంత్రం సమయంలో మరోసారి పాఠశాలకు చేరి ఫోటోను ఆన్లైన్ పెడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఒకవేళ వచ్చిన ఆ ప్రధానోపాధ్యాయులు సెల్లు చూసుకుంటూ నిద్రపో తారని కనీసం పాఠాలు కూడా చెప్పరని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రధానోపాధ్యాయుల తీరుపట్ల గ్రామస్తులు మండిప డుతున్నారు. కాగా ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుండాలి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి, ఉపాధ్యాయులు, సిబ్బంది పనితీరుపై సమీక్ష జరపాలి. కానీ, ఆ పరిస్థితి ఇక్కడా కానరావడం లేదు. పాఠశాలల తనిఖీలను మరిచిన అధికారులు మొద్దు నిద్ర పోవడం వల్లే ఈ తరహా ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలొస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తనిఖీ చేసి ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మరింత బలోపేతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.





మంత్రి సీతక్కను కలిసిన వైస్ ఎంపీపీ అశోక్


నవతెలంగాణ-గణపురం

హైదరాబాదులోని మినిస్టర్ నివాసంలో ములుగు ఎమ్మెల్యేగా ఎన్నికై, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను గణపురం వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వారి వెంట జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బను బలోపేతం చేయడమే లక్ష్యం

రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవిందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ తుడుండెబ్బను బలోపేతం చేయడమే తన లక్ష్యమని తుడుండెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుర్రాల రవిందర్ తెలిపారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో శుక్రవారం ఆయన మాట్లాడారు ఆదివాసీల హక్కులను కాపాడం, అభివృద్ధి, విద్యా వైద్య,తదితర వాటిని బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఆదివాసీ చట్టా లను పరిరక్షణ చేయటం కోసం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి కమిటీ నిర్వహణలో ఆదివాసీలు తనపై బాధ్యత మోపి మళ్ళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారన్నారు. ఆదివాసీ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ

7

జయశంకర్

ములుగు - భూపాలపల్లి

శనివారం | డిసెంబర్ 16, 2023 | www.navatelangana.com

పెద్దంపేటలో బ్యాంకు రుణాలపై కళాజాత



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని పెద్దంపేట గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సూరారం బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత ఎంపీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారిచే కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పథకాలు, తదితర లోన్ల గురించి, సామాజిక భద్రత పథకాల గురించి, సైబర్ మోసాలపై ఆటపాటలు మ్యాజిక్ షోలతో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, సిబ్బంది వంశీ తోపాటు సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమ్మెలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు కూడా నీతి అయోగ్ టీచర్ కిట్స్ ఇవ్వాలి

- రెండు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

నవతెలంగాణ - ములుగు

అంగన్వాడీ టీచర్లకు నీతి అయోగ్ ఫండ్ ద్వారా పర్సనల్ టీచర్ కిట్స్ ను సమ్మెలో ఉన్న అంగన్వాడి టీచర్లకు కూడా ఇవ్వాలని, సమ్మె కాలపు వేతనాలు, అక్టోబర్ నవంబర్ రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని డిడబ్ల్యూఓ ప్రేమలతకు సిఐటియూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ కొంతమంది అంగన్వాడి టీచర్లు సమ్మెలో ఉన్నారనే పక్షపాతంతో, కక్ష సాధింపుతో వ్యవహరించి



సమ్మెలో లేని ప్రభుత్వ అనుకూల సంఘాలకు చెందిన కొద్ది మందికి మాత్రమే టీచర్ కిట్స్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఫండ్‌తో మంజూరైన కిట్స్‌ను కొద్ది మందికే ఇచ్చి చేతులు దులు పుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పెండింగ్ ఆరోగ్య లక్ష్మి బిల్లులు, గ్యాస్ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. అవసరమైన రికార్డ్స్ కొత్తవి ఇవ్వాలని అన్నారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కు డబుల్ సిలిండర్ మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క, కోశాధికారి ప్రేమకుమారి, ఉపాధ్యక్షులు మోక్షారాణి, పద్మారాణి, సహాయ కార్యదర్శిలు భాగ్యలక్ష్మి, జమున రాణి, సరిత, వెంకటేశ్వరి, నిర్మల, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో యువకుడి గల్లంతు

నవతెలంగాణ-మంగపేట

గోదావరి నదిలో ఈతకు వెళ్లి గల్లంతైన యువకుని కోసం పోలిసులు గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రాంశెట్టి రాము(22) గోదావరి నదిలో ఈతకు వెళ్లి గల్లంతైనట్లు సమాచారం యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్సై గోదరి రవికుమార్ తెలిపారు.

మిస్సింగ్ కేసు ను ఛేదించిన పస్రా పోలీసులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

దుంపిల్లగూడెం గ్రామానికి చెందిన దాసరి వెంకటరెడ్డి గత మంగళవారం నుండి అనుమానాస్పద స్థితిలో కనిపించకుండా పోయాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు పస్రా ఎస్సై ఎస్.కె మస్తాన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 10.12.2023న గుర్తుతెలియని మృతదేహం చల్వాయి దుంపిల్లగూడెం శివారులో నీటి మడుగులో లభించింది. అతడు అదృశ్యమైన వ్యక్తి గా నిర్ధారణ కావటంతో సిఐ శంకర్ తదుపరి విచారణ చేపట్టారు. చల్వాయి గ్రామానికి చెందిన అల్లెమ్ రాజు,పుల్సం సారయ్య ఇద్దరు అడవి పందుల కోసం కరెంట్ తీగలు అమర్చగా వాటికి అనుకోకుండా తాకిన వెంకటరెడ్డి మరణించినట్టు తేలింది. భయాం దోళనలకు గురైన నిందితులు మృతదేహంను నీటిలో వేసి పరారయ్యారు. 14.12.2023న నిందితులను అదుపులోకి తీసు కున్న సీఐ శంకర్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

మెడికో మణాంక బర్త్ డే... పండ్లు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన నర్రా సారక్క మనమరాలు మేడికో కందుల మణాంక జన్మదినం సందర్భంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులకు అయ్యప్ప స్వాములకు, ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామం లోని కందుల బాలు, ఝాన్సీ/రమాదేవి చిన్న కుమార్తె మణంక మెడిసిన్‌లో ఫ్రీ సీటు సాధించి సూర్యాపేట లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ చదువు తూ గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. మణాంక పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా ఆమె అమ్మమ్మ నర్రా సారక్క పండ్లు పంపిణీ చేశారు. మండల సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ, కుటుంబ సభ్యులకు అత్యంత సన్నిహితు రాలు నడింపెల్లి ఉమ పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామంలోనిలోని రంగనాయక స్వామి దేవాలయంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ మోత్కూరి రవి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమములో ప్రత్యేక ఆహ్వానితులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు నాయకులు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కాటారం సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

నేడు 132 కేవీ కాటారం సబ్ స్టేషన్ మరమత్తుల కారణంగా కాటారం సబ్ డివిజన్ పరిధి మండలాలకు (కాటారం ,మహదేవ్పూర్ ,కొయ్యూరు, మహా ముత్తారం, పలిమెల) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ, మహాదేవపూర్ ఏఈ శ్రీకాంత్ శుక్రవారం ప్రకనలో పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.



టీఎన్జీవోస్ ములుగు యూనిట్ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా యుగంధర్ రెడ్డి, ప్రదీప్

నవతెలంగాణ - ములుగు

టీఎన్జీవోస్ ములుగు యూనిట్ అధ్యక్షులుగా కే యుగేందర్ రెడ్డి, కార్యదర్శిగా టీ ప్రదీప్ లతో పాటు ములుగు యూనిట్ నీ శుక్రవారం జిలా ప్రధాన కార్యదర్శి పోలు రాజు అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కోశాధికారిగా ఎస్ సౌమ్యారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కె శంకర్, జాయింట్ సెక్రటరీ గా డి స్రవంతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘు, ప్రసాద్, పబ్లిసిటీ సెక్రెటరీ బి మహేష్, ఈసీ మెంబర్ ఎస్ శంకర్, డి రవళి, ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఎన్నుకోన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వరరావు, కోశాధికారి భూక్య లాలూ నాయక్ , వైస్ ప్రెసిడెంట్ కుమార స్వామి ములుగు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం చైతన్య మరియు రవీందర్, సునీల్ శ్రీనివాస్ స్వామీ, యశ్వంత్, అమర్, సురేష్, అనూష స్నేహ, జయ ఇతర ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా రాజేశ్వర్ రావు వ్యవహరించారు.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ ఇవ్వాలి : షఫీ అహ్మద్

నవతెలంగాణ - ములుగు

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రాయితీని ఇవ్వాలని కోరుతూ ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ కు శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా అధ్యక్షుడు షఫీ అహ్మద్ మాట్లాడుతూ సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టుల పిల్లల విద్య పట్ల పాఠశాల యాజమాన్యాలు ఫీజుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు రాయితీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్లు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ యాజమాన్యాలలో మార్పు రావడంలేదని అన్నారు. అనంతరం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ జర్నలిస్టు పిల్లల ఫీజుల కోసం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇబ్బంది పెట్టినట్లు తన దష్టికి వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే సంయుక్త కార్యదర్శి చుంచు రమేష్, జర్నలిస్టులు ఎనగందుల శంకర్, రమేష్, సునీల్,శ్రీను,సంపత్, ఆవుల వెంకన్న, ఎనగందుల కొమురయ్య,సంగ రంజిత్,సిహెచ్ రాజు, సుమన్, పోలోజు రామ్మూర్తి,శరత్, స్వామి,సజన్,సంజీవ, మహేందర్, పి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పరకాల - అబ్బాపూర్ మీదుగా ఆర్టీసీ బస్సు ప్రారంభం

- సర్పంచ్ గండి కల్పన కుమార్

నవతెలంగాణ - ములుగు

పరకాల నుంచి అబ్బాపూర్ మీదుగా ములుగు కు పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శుక్రవారం ప్రారంభించగా అబ్బా పూర్ సర్పంచ్ సర్పంచ్ గండి కల్పన కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అబ్బాపూర్ గ్రామ పంచాయతీ పరిధి గ్రామ ప్రజలు పల్లె వెలుగు బస్సును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గండి కుమార్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నల్లెల్ల ఆనందం, ఉయ్యాల భద్రయ్య, సుంకరి చొక్కా రావు, చొప్పదండ్ల కుమార్, రుద్రవీణ రాజేందర్, నల్లెల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

గత కొన్ని సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న అబ్బాపూర్ గ్రామస్థుల విన్నపం స్వీకరించిన మంత్రి సీతక్క ప్రమేయంతో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, పలు



గ్రామస్థుల కోరిక మేరకు గురువారం మంత్రి గా బాధ్యతలు చేపట్టిన రోజే వరంగల్ ఆర్ఎంకి ఫోన్ చేసి పర్కల్ నుండీ చెన్నాపుర్ కొప్పుల గొరికోతపల్లి అబ్బాపుర్ ములుగు వరకు బస్సు సౌకర్యం కల్పించారు. అడిగిన వెంటనే స్పందించి బస్సు సౌకర్యం కల్పించినందుకు శుక్రవారం ఆబ్బాపుర్ గ్రామస్థులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి జిల్లా కిషన్ సెల్ అద్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ఎరుబాటి పాపారావు, బాదం ప్రవీణ్, మాజీ సర్పంచ్‌లు కైరి మొగిలి, నల్లెళ్ళ ఆనందం, తప్పట్ల మొగిలి, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ బిక్షపతి, వార్డు సభ్యులు యూత్ నాయకులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి కార్మిక హక్కుల రక్షణ ఏఐటీయూసీతోనే సాధ్యం

- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేశ్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణిలో కార్మిక హక్కుల పరిరక్షణకు పాటుపడే ఏకైక కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) మాత్రమేనని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేశ్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లైన్లో ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, మైన్ ఇంచార్జ్ ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ గెలిచిన పదేండ్లలో కార్మిక హక్కులను కాల రాసిందని అన్నారు. ఒక్క తెలంగాణ ఇంక్రిమెంట్ తప్ప టీబీజీకేఎస్ చేసింది ఏమీలేదన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలకు కూడా పైరవీలతో కార్మికుల వద్ద డబ్బులు దండుకున్న ఘనత టీబీజీకేఎస్‌దే అన్నారు. ఐఎన్‌టియుసి కార్మిక వర్గాలకు గతంలో కూడా చేసిందేమీ లేదని అన్నారు. బిజెపి అనుబంధ కార్మిక సంఘం బీఎంఎస్ కార్మికుల



హక్కులను కాలరాస్తోందన్నారు. ఈనెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ కార్మిక సంఘాలలో పనిచేసిన 100 మంది కార్మికులు, నాయకులు ఏఐటీయూసీలో చేరారు. బ్రాంచ్ నాయకులు మాతంగి రామచందర్,జి. శ్రీనివాస్ ,చంద్రమౌళి , రవి కుమార్, జి.తిరుపతి ,మల్లికార్జున్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తోట రామ్ చందర్, అసిస్టెంట్ ఫిట్ ఇంచార్జ్ లు నాగేంద్ర బాబు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గెలిచిన కార్మిక సంఘాలు యాజమాన్యానికి తొత్తులుగా మారాయి

- టీఎస్యుఎస్ గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

గతంలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలిచిన కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, టీబీజీకేఎస్‌లు సింగరేణి యాజమాన్యానికి తొత్తులుగా మారి కార్మిక హక్కులు కాలరాశాయని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని వివిధ గనులు, కార్యాలయాలు, డిపార్ట్మెంట్లలో కార్మికులను ఉద్దేశించి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో మాట్లాడారు. కార్మిక సంక్షేమానికి, అభ్యున్నతికి పాటుపడాల్సిన కార్మిక సంఘాలు కార్మికులకు తీవ్ర అన్యాయం చేశాయని, ఆ కార్మిక సంఘాలను నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు. కార్మికుల పక్షాన, సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బలపరుస్తున్న హెచ్ఎంఎస్ యూనియన్‌ను ఈనెల 27న జరుగుతున్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం వారి సంయుక్త మేనిఫెస్టోను విడుదల చేశారు. హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జ క్కుల నారాయణ, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, హెచ్ఎంఎస్ భూపాలపల్లి ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్,టీఎస్ యుఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న,దేవి సత్యం,హెచ్ఎంఎస్ యుఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాబోయే కాలంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే కాలంలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామనీ, తమ పార్టీ ఆ బాధ్యతను నిర్వర్తిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి శుభాకాంక్షలు చెప్పారు. ఈనెల 12,13,14 తేదీల్లో మూడురోజులపాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం, రాష్ట్ర కమిటీ సమావేశాలను హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు.

కేంద్ర పరిశీలకులుగా ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, ఎ విజయరాఘవన్ హాజరయ్యారు. శుక్రవారం తనను కలిసిన విలేకర్లతో తమ్మినేని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ అనుసరించిన ఎత్తుగడలు, ఫలితాలపై సమీక్షించామని చెప్పారు. తమ ఎత్తుగడలు సంతృప్తికరంగానే ఉన్నాయని అన్నారు. పోటీచేసిన 19 స్థానాల్లో గెలుస్తామని భావించకపోయినా ఓట్లు తక్కువ రావడం ప్రధాన లోపంగా పార్టీ గుర్తించిందని వివరించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు నిర్ణయం కాలయాపన కావడం, చివరి నిమిషంలో పొత్తు సాధ్యం కాదని తేలాక ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని చెప్పారు. సన్నద్ధం కావడానికి సమయం సరిపోని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయని వివరించారు. బీఆర్ఎస్ మీద కోపం ఉన్న వారు కాంగ్రెస్‌కు, కాంగ్రెస్ మీద వ్యతిరేకత ఉన్న వారు బీఆర్ఎస్‌కు ఓటేశారని చెప్పారు. సీపీఐ(ఎం) పట్ల అభిమానం ఉన్న వారు కూడా తమకు ఓటేయలేదని అన్నారు. సీపీఐ(ఎం) కుటుంబాలే ఓటేశాయి తప్ప సంప్రదాయంగా వేసే అభిమానులు ఈసారి ఓటేయలేదని వివరించారు. పార్టీ కమిటీలు, శాఖల్లోనూ గణనీయంగా లోపాలు జరిగాయని అన్నారు. ఈ లోపాలను సమీక్షించుకుని భవిష్యత్తులో పార్టీని పటిష్టం చేయడానికి అవసరమైన నిర్ణయాలు చేశామని చెప్పారు.

2 గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వారంలోనే రెండు గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామమని తమ్మినేని చెప్పారు. వివిధ శాఖలపై సమీక్షలు, లోపాలను గుర్తించడం, వాటిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం సానుకూల సంకేతమని అన్నారు. రాష్ట్ర ప్రజానీకానికి చేసిన వాగ్దానాలను అమలు జరపాలని కోరారు. ప్రజాస్వామికంగా పాలన అందించాలని సూచించారు. అలా జరుగుతుందని ఆశిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్ గాయపడడం బాధాకరం

ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గాయం కావడం, తుంటి ఎముక విరగడం, ఆస్పత్రిలో చేరడం, ఆపరేషన్ జరగడం బాధాకరమని తమ్మినేని అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ఇటీవల సంభవించిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకునే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు. వాయిదా పడిన పోటీ పరీక్షలను నిర్వహించాలని సూచించారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు. వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, గ్రామీణ పేదల విషయంలో కాంగ్రెస్ వాగ్దానాలను అమలు చేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని అన్నారు.

ప్రజలకు కృతజ్ఞతలు

ఈ ఎన్నికల్లో పార్టీ కోసం రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు తమ్మినేని ధన్యవాదాలు చెప్పారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్న ఈ తరుణంలోనూ పార్టీని ఆదరించి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు ప్రకటించారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలనుకున్న ప్రజలు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామనీ, వివిధ రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దామని చెప్తూ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లిందని తమ్మినేని అన్నారు. అయితే అభివృద్ధి కంటే ఈ పదేండ్ల కాలంలో వారి అహంభావం, అప్రజాస్వామిక ధోరణులను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బీఆర్ఎస్‌ను ఓడించాలని భావించారని అన్నారు. బీఆర్ఎస్‌పై వ్యతిరేకత కాంగ్రెస్‌కు దోహదపడిందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర, రేవంత్‌రెడ్డి నాయకత్వం, కర్నాటకలో విజయం, అధిష్టానం చొరవ, కాంగ్రెస్‌లో గ్రూపులన్నీ ఏకం కావడం వంటి పరిణామాలన్నీ కాంగ్రెస్ గెలుపునకు తోడ్పడ్డాయని వివరించారు.

బీజేపీ గెలుపుపై లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలి

మునుగోడు ఎన్నికల ముందు ప్రదర్శించిన జోరు ఆ ఫలితాల తర్వాత బీజేపీలో కనిపించలేదని తమ్మినేని అన్నారు. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీకి ఓట్లు, సీట్లు రెట్టింపయ్యాయనీ, ఇది ఓ ప్రమాదకర సంకేతమని చెప్పారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బలపడడానికి ఇది సంకేతంగా ఉందన్నారు. లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే కాలంలో తమ పార్టీ ఆ దిశగా చొరవ చూపుతుందని అన్నారు.


పొన్నంకు వృత్తిసంఘాల శుభాకాంక్షలు..



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేతి వృత్తి సంఘాల సమన్వయ కమిటీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమన్వయ కమిటీ కన్వీనర్ ఎంవీ రమణ, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యం కృష్ణస్వామి, క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి కుమారస్వామి, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిలు తదితరులు మంత్రిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో వృత్తి దారులకిచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పౌరసరఫరాలపై మంత్రి సమీక్ష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

త్వరలో మహాలక్ష్మి పథకం కింద రూ.500కు వంట గ్యాస్ సిలెండర్ ఇచ్చే అంశంపై ఉన్నతాధికారులతో పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. శుక్రవారం సచివాలయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణ, రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన బియ్యం సరఫరా తదితర అంశాలపై చర్చించారు.

1,800 నర్సింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

- మంత్రి దామోదర తొలి సంతకం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,800 నర్సింగ్ పోస్టులను భర్తీ చేసేందుకు వీలుగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంబంధిత ఫైలుపైతొలి సంతకం చేశారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశలలో ఉన్న సంగతి తెలిసిందే..గత ప్రభుత్వ హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చెయ్యాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు నియామక ప్రక్రియను చేపట్టిన సంగతి విదితమే.ఇందులో భాగంగా 5,204 మంది స్టాఫ్ నర్సుల నియామకానికి ఉద్యోగ ప్రకటన వెలువడింది. సుమారు 40 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకోగా, రాత పరీక్ష నిర్వహించి 'కీ'ని కూడా విడుదల చేసింది. ఆ నియామకాలను వెంటనే చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

ఆత్మహత్యకు అనుమతించండి

సహచరుల లైంగిక వేధింపులతో జీవితంపై విరక్తి : మహిళా జడ్జి లేఖ

- స్పందించిన సుప్రీం, నివేదిక కోసం ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ : తన ఆత్మహత్యకు అనుమతి నివ్వాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని ఒక మహిళా న్యాయమూర్తి రాసిన బహిరంగ లేఖపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ శుక్రవారం స్పందించారు. మహిళా జడ్జి చేసిన ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు సెక్రటరీ జనరల్ అతుల్ ఎం. కుర్హేకర్ అలహాబాద్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు లేఖ రాస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బహిరంగ లేఖను హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి కూడా తీసుకువెళ్లినట్లు సెక్రెటరీ జనరల్ పేర్కొన్నారు. "నా జీవితాన్ని గౌరవప్రదంగా ముగించుకోవడానికి నన్ను అనుమతించండి. నా జీవితాన్ని అంతం చేసుకోనివ్వండి " అని బందాకు చెందిన ఓ మహిళా న్యాయమూర్తి చీఫ్ జస్టిస్‌కు రాసిన బహిరంగ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. బారాబంకిలో పనిచేస్తున్న సమయంలో జిల్లా జడ్జి అతని సహచరులు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. " నేను చాలా తీవ్రంగా లైంగిక వేధింపులకు గురయ్యాను. నన్ను పురుగుకంటే హీనంగా చూస్తున్నారు. గౌరవప్రదంగా నా జీవితాన్ని అంతం చేసుకునేందుకు అనుమతించండి " అని ఆ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది జులైలో తాను హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేశానని, విచారణకు ఆదేశించారని అయితే ఆ విచారణ ఓ "ప్రహసనం, బూటకం" అని పేర్కొన్నారు. సాక్షులు జిల్లా జడ్జికి సబార్డినేట్‌లని, తమ యజమానికి వ్యతిరేకంగా వారు సాక్ష్యమిస్తారని కమిటీ ఎలా భావించిందో, నా అవగాహనకు కూడా అందడం లేదు " అని పేర్కొన్నారు. విచారణ సక్రమంగా జరిగేలా దర్యాప్తు పూర్తయ్యేంతవరకు అతనిని బదిలీ చేయాలని సుప్రీంకోర్టును కోరానని, అయితే కేవలం ఎనిమిది సెకన్ల వ్యవధిలోనే తన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఇక తనకు జీవించాలనే కోరిక లేదని, గత ఏడాదిన్నర కాలంగా తనను నడిరోడ్డుపై పడేశారని, ప్రాణం లేని, నిర్జీవమైన ఈ శరీరాన్ని ఇలా మోయడం వల్ల ప్రయోజనం లేదని, తన జీవితానికి ఎలాంటి లక్ష్యం లేదని రెండు పేజీల సుదీర్ఘ లేఖలో ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణ చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

లైంగిక వేధింపులకు పాల్పడు తున్నారంటూ బాధితులురాలు ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే చర్య తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ కోరింది. న్యాయ వ్యవస్థలతో సహా అన్ని వ్యవస్థల్లోనూ పిఓఎస్‌హెచ్ చట్టాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎఐసిసిడబ్ల్యుడబ్ల్యు కన్వీనర్ ఎ.ఆర్.సింధూ ఒక ప్రకటనలో కోరారు. ఉన్నత స్థాయిలో వున్న మహిళా న్యాయమూర్తిపైనే ఇటువంటి వేధింపులు జరగడం పట్ల సీఐటీయూ, మహిళా సబ్ కమిటీ, అఖిల భారత వర్కింగ్ ఉమెన్ సమన్వయ కమిటీ ఆవేదన వ్యక్తం చేశాయి. లైంగిక వేధింపులతో కలిసి జీవించడమెలాగో భారతదేశంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులకు తెలియచేయాలనుకుంటున్నట్లు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పని ప్రదేశాల్లో పిఓఎస్‌హెచ్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేస్తూనే వుందని గుర్తు చేశారు. ఈ కేసులో దర్యాప్తుకు చీఫ్ జస్టిస్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

నేరుగా వేతనాలివ్వాలి

మంత్రి తుమ్మలకు వినతి

తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఔట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, మార్కెట్ కమిటీల ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీల సెక్యురిటీ గార్డ్సు యూనియన్(సీఐటీయూ) నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తుమ్మల నాగేశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి యాటల సోమన్న ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సుమారు 182 వ్యవసాయ మార్కెట్ యార్డులు, చెక్‌పోస్టుల్లో సుమారు 1,200 సెక్యూరిటీ గార్డులు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పని చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ యార్డుల్లో రైతుల సరుకులను రక్షించడం, చెక్‌పోస్టుల్లో వ్యవసాయ, దినుసుల రవాణా వాహనాలను ఆపి తనిఖీ చేసి స్వయంగా ఆన్‌లైన్ ద్వారా రశీదు జారీ చేసి, మార్కెట్ ఫీజు వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేయడంతో పాటు ఆదాయం పెంచడంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వారు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి, నేరుగా మార్కెట్ కమిటీల నుంచే వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రికి వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సారిక రాము, ఉపాధ్యక్షులు జి, లక్ష్మణ్, బలీ సదయ్య, ముస్తాక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్. రమేష్, వై. రామాంజయ్య, బి. మహేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్, లక్ష్మయ్య, జె. పాండురంగారావు, కె. దీక్షిత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ దుర్మరణం

చెరుకువాడలో రోడ్డు ప్రమాదం

- తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మతి
- ఏపీ రాష్ట్ర క్యాబినెట్, చంద్రబాబు, సీపీఐ(ఎం) సంతాపం



భీమవరం: ప్రజా ఉద్యమాల ముద్దుబిడ్డ ఉభయ గోదావరి జిల్లాల పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ తుది శ్వాస విడిచారు. ఉండి మండలం చెరుకు వాడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. ఏలూరు జిల్లా నుంచి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం బయలుదేరిన ఎమ్మెల్సీ సాబ్జీ ఆకివీడులో నాలుగు రోజుల నుంచి జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపి భీమవరం వస్తుండగా చెరుకువాడ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయింది. వ్యాగన్ ఆర్ కార్లో ఎదుర సీట్లో కూర్చున్న సాబ్జీకి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడి నుంచి పోలీస్ వాహనంలో భీమవరం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. ప్రజానీకం సందర్శనార్థం సాబ్జీ మృత దేహాన్ని భీమవరం ఆస్పత్రిలో ఉంచారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ రాజు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ రవి ప్రకాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు సాబ్జీకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బి బలరం, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి గోపి మూర్తి, సీఐటీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఎన్వి గోపాలన్, కే రాజా రామ్మోహన్ రాయ్, యుటిఎఫ్ నేతలు, కార్మిక వర్గం అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, కార్మికులు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాస్వామ్య శక్తులకు బాధాకరమైన అంశం : పీడీఎఫ్ ఎమ్మెల్సీలు

పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి పట్ల పీడీఎఫ్ ఏపీ ఎమ్మెల్సీల తరఫున కేఎస్ లక్ష్మణ్ రావు, ఐ వెంకటేశ్వరరావు సంతాప ప్రకటించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉపాధ్యాయుడుగా ఉద్యమ నాయకుడిగా పనిచేస్తూ సాబ్జీ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలలో భాగస్వామి అయ్యారని తెలిపారు. 2021 మార్చిలో తూర్పు గోదావరి పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటు : పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతికి పీడీఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ సంతాపం ప్రకటించారు. సాబ్జి మృతి యూటీఎఫ్ ఉద్యమానికి, ఉపాధ్యాయుల ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ దిగ్భ్రాంతి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, యూటీఎఫ్ మాజీ అధ్యక్షుడు షేక్ సాబ్జీ శుక్రవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఉండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. చురుకైన నాయకుడు, సమరశీల ఉద్యమకారుడు సాబ్జీ మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ప్రజాఉద్యమాలకు తీరని లోటు : బి వెంకట్

ఉపాధ్యాయ ఉద్యమ నేత, యూటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ మరణం కలచి వేసిందని ఏఐఏడబ్ల్యూయూ జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. సుదీర్ఘకాలంగా ఆయనతో పరిచయాలు ఉన్నాయనీ, ఆయన అకాల మరణం వారి కుటుంబంతో పాటు ప్రజా ఉద్యమాలకు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌కు తీరనిలోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలు అనేకం ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు, యూటీఎఫ్ రాష్ట్ర కమిటీకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సెంట్రమ్ మల్టీవిటమిన్, ప్రోటీన్ పౌడర్‌ల అంబాసిడర్‌గా నటీ కాజల్ అగర్వాల్

నవతెలంగాణ - హైదరాబాద్

ప్రపంచంలోనే నంబర్ 1 మల్టీవిటమిన్ బ్రాండ్ ఒసెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్ మరియు ప్రొటీన్‌ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి, ఎంటర్‌ప్ర్యూనర్ కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. పలువురు భారతీయులకు వారి మొత్తం పోషకాహార అవసరాల గురించి తెలియకపోవచ్చు. నిజానికి, 10 మంది భారతీయులలో 8 మంది మల్టీవిటమిన్ లోపంతో సమస్యలు ఎదుర్కొంటూ ఉండేందుకు అవకాశం ఉందిలి. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీవిటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

రాష్ట్రంలో 40,000 మంది విద్యార్థులకు విస్తరించిన అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ ప్రోగ్రామ్

నవతెలంగాణ - హైదరాబాద్

తెలంగాణలో తమ "అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్" కార్యక్రమాన్ని విస్తరిస్తున్నట్లు ప్రకటించింది, ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ భాగస్వామ్యంతో 31 జిల్లాల్లోని 120 ప్రభుత్వ పాఠశాలలకు ఈ కార్యక్రమం తీసుకువస్తుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం 40,000 మంది పాఠశాల పిల్లలను చేరుకోవడం, డిజిటల్ యుగంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వారికి సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

కార్యక్రమం రెండు ప్రధాన అంశాలపై దృష్టి పెడుతుంది: ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా జ్ఞానాన్ని బలోపేతం చేయడం: వ్యక్తిగతీకరించిన అభ్యాస వేదిక, మైండ్‌స్పార్క్ ద్వారా, ఐదు నుండి తొమ్మిది తరగతుల విద్యార్థులు గణితం మరియు భాషలలో అభ్యాస అంతరాలను తగ్గించడానికి తగిన సూచనలను అందుకుంటారు.

కంప్యూటర్ సైన్స్ కాన్సెప్ట్‌లను పరిచయం చేయడం: code.org నుండి ఎంగేజింగ్ వర్క్‌బుక్‌లు మరియు ఇంటరాక్టివ్ అవర్ ఆఫ్ కోడ్ కార్యకలాపాలు విద్యార్థులకు సీక్వెన్సింగ్, లూప్‌లు మరియు ఎన్‌కోడింగ్ వంటి అవసరమైన కోడింగ్ కాన్సెప్ట్‌లను పరిచయం చేస్తాయి.

100+ హెచ్‌డీ ఛానెల్‌లను ప్రారంభించిన మొదటి ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో అతిపెద్ద కంటెంట్ పంపిణీ ప్లాట్‌ఫారమ్ టాటా ప్లే, ఇప్పుడు 100ం హెచ్‌డి ఛానెళ్లను ప్రసారం చేస్తున్న మొదటి డిటిహెచ్ కంపెనీగా అవతరించి, మరో మైలురాయిని చేరుకుంది. దేశంలో మొట్టమొదటి డిమాండ్-ఆధారిత ఉపగ్రహం జీఎస్ఏటీ-24 సేవలు అందుబాటులోకి వచ్చిన అనంతరం, టాటా ప్లేకు దేశంలో అతిపెద్ద స్యాటిలైట్ బ్యాండ్‌విడ్త్ లభించింది. తాము కొత్తగా చేరుకున్న మైలురాయి గురించి టాటా ప్లే మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ హరిత్ నాగ్‌పాల్ మాట్లాడుతూ, "ఎప్పటికప్పుడు వృద్ధి చెందుతున్న మా చందాదారుల ఇన్ఫోటైన్‌మెంట్ అవసరాలకు అనుగుణంగా అత్యుత్తమ నాణ్యతతో కూడిన పిక్చర్, శబ్దంతో అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా వీక్షకుల కోసం బ్రాడ్‌కాస్టర్‌లు హెచ్‌డీలో మరిన్ని ఛానెళ్లను అందుబాటులోకి తీసుకురావాలని మేము కోరుతున్నాము" అని తెలిపారు.

ఇనార్బిట్ మాల్ క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

నవతెలంగాణ - హైదరాబాద్



ఈ సంవత్సరంలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీజన్‌ను వేడుకగా జరుపుకోవడానికి సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌కి వెళ్లడానికి సిద్ధంగా ఉండండి. క్లిష్టంగా రూపొందించబడిన మాల్ డెకర్ ఇన్‌స్టా-విలువైన క్షణాల కోసం పరిపూర్ణమైన అనేక ఫోటో-ఆప్‌లను అందిస్తుంది. క్రిస్మస్ చెట్టు చుట్టూ వినూత్నమైన చిట్టడవి లాంటి ఇన్‌స్టాలేషన్ అద్భుతానికి తక్కువ ఏమీ లేదు. అందమైన రెయిన్‌డీర్‌లు, నట్‌క్రాకర్‌లతో అలంకరించబడిన సొరంగంలోకి ప్రవేశించి క్రిస్మస్ మాయాజాలాన్ని అనుభవించవచ్చు. సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్వహించబడిన వర్క్‌షాప్‌లు, కార్యకలాపాల ఉత్తేజకరమైన లైనప్ కూడా ఉంది. డిసెంబర్ 16, 17 తేదీల్లో, సందర్శకులు క్యారికేచర్, మాగ్నెట్-మేకింగ్ వర్క్‌షాప్‌లు, మరిన్నింటిలో పాల్గొనవచ్చు.

బడ్జెట్ సెగ్మెంట్లో ఐటెల్ ఏ05 లాంచ్

నవతెలంగాణ - హైదరాబాద్



భారత్‌కు చెందిన ప్రము ఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ఐటెల్ తన తాజా స్మార్ట్‌ఫోన్, ఐటెల్ ఏ05ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆకర్షణీయంగా రూ 6,099 ధరతో ఏ05 ఎస్ పెద్ద 6.6-అంగుళాల హెచ్‌డ్ డ్రాప్ డిస్ప్లే, 4000 మెగాహెర్ట్జ్ బ్యాటరీ, 8 ఎంపి ఏఐ కెమెరాలు మరియు మరిన్ని ఫీచర్లతో పంచ్ ప్యాక్ చేస్తుంది. ఏ05 ఎస్ క్రిస్టల్ బ్లూ, గ్లోరియస్ ఆరెంజ్, మేడో గ్రీన్, నెబ్యులా బ్లాక్. నాలుగు అందమైన రంగు ఎంపికలలో స్లిమ్ బాడీని కలిగి ఉంది కాలింగ్, వెబ్ బ్రౌజింగ్, వీడియో చూడటం, సాధారణ గేమింగ్ మరియు మరిన్ని రోజువారీ పనుల కోసం సున్నితమైన పనితీరును అందిస్తుంది. ఇది శక్తి వినియోగదారుల కోసం ఉదారంగా 4000 మెగాహెర్ట్జ్ బ్యాటరీని ప్యాక్ చేస్తుంది, అయితే ఇది ఉదారంగా 64 జీబి ర్యాం అత్యంత తీవ్రమైన మీడియా ఔత్సాహికులను ఎనేబుల్ చేస్తుంది. లాంచ్లో ఐటెల్ ఇండియా సీఈఓ అరిజీత్ తలపాత్ర మాట్లాడుతూ, శైలి, రోజువారీ వినియోగం యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని అందించే కొత్త 05 లను విడుదల చేయడం పట్ల మేము సంతోషిస్తున్నాము. డిజిటల్ ఇండియా కార్యక్రమాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు మా ప్రయత్నాలకు ఏ05 పరాకాష్ట. బెస్ట్-ఇన్-క్లాస్ డిస్ప్లే బ్యాటరీ, కెమెరాలు, నాలుగు ఆకర్షణీయమైన రంగులలో అత్యాధునిక డిజైన్తో ప్యాక్ చేయబడిన ఏ05 ఎస్ సరసమైన ఇంకా ఫీచర్-లోడ్ చేయబడిన పరికరం కోసం వెతుకుతున్న వినియోగదారులను ఆకట్టుకుంటుంది అని అన్నారు.

మాకు ఛాంబర్స్ కేటాయించండి

- స్పీకర్ జి.ప్రసాద్ కుమార్‌కు బీజేపీ ఎమ్మెల్యేల వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ లాబీలో, బయట కూడా తమకు ఛాంబర్ కేటాయించాలని బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారి వినతి మేరకు పలు గదులను వారిని పరిశీలించాల్సిందిగా సూచనలు చేసినట్టు తెలిసింది. గతంలో బీజేపీ ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా గది కేటాయించలేదు. అసెంబ్లీ నియమ, నిబంధనల ప్రకారం ఒక పార్టీ నుంచి కనీసం ఐదుగురు సభ్యులుంటేనే గది కేటాయిస్తారనే నిబంధన ఉండటంతో గతంలో వారికి గది కేటాయించలేదు. ఇప్పుడు బీజేపీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలున్న నేపథ్యంలో వారికి లాబీతో పాటు బయట కూడా బీజేపీ ఎల్పీ ఛాంబర్ కేటాయించనున్నారు.

బీజేపీలో కుంపట్లు

- బండి సంజయ్‌కి వ్యతిరేకంగా సీనియర్ల తిరుగుబావుటా
- నేడు సంజయ్ ఆధ్వర్యంలో పార్లమెంట్‌స్థాయి నాయకుల సమావేశం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీలో కుంపట్లు కొనసాగుతున్నాయి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలువురు సీనియర్లు బండి సంజయ్‌పై తిరుగుబావుటా ఎగరవేశారు. సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఒంటెద్దు పోకడతో పార్టీని 'బండి' బలహీనపరిచారంటూ రెండ్రోజుల కిందట సమావేశమై సంజయ్ పట్ల వ్యతిరేకగళం విప్పారు. దీనికితోడు పార్టీలో వ్యక్తిపూజ ఎక్కువైందని, బీజేపీలో అందరూ సమానమేనంటూ సంజయ్‌నుద్దేశించి ఇటీవల దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలూ వైరల్‌గా మారాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న సీనియర్లంతా అసెంబ్లీ ఎన్నికల్లో సంజయ్ ఓటమి తరువాత మళ్లీ ఒక్కటై వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఆయనకు అవకాశం ఇవ్వొద్దంటూ తీర్మానించి, ఆ పార్టీ అధిష్టానానికి పంపేందుకు సిద్ధమయ్యారు. ఇదే సమయంలో నేడు కరీంనగర్ పార్లమెంట్ స్థాయి శ్రేణులతో సంజయ్ సమావేశం ఏర్పాటు చేయడం ఆ పార్టీలో కలకలం రేపుతోంది.